RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 165 | శుక్రవారం,03, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

### 'నార్త్ సిటీ మెట్రో' మార్గంలో

# డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు

- ఎలివేటెడ్ కారిడార్ల డిజైన్లలో మార్పులు
- శామీర్‌పేట మార్గంలో 12.1 కిలోమీటర్లు
- నాగపూర్ మార్గంలో దాదాపుగా 4 కి.మీ.
- పునాది నుంచి పిల్లర్ల దాకా నిర్మాణం
- హెచ్‌ఎండీఏ, హెచ్‌ఎంఆర్ఎల్‌దే!
- గత ప్రభుత్వ హయాంలోనే ప్రతిపాదనలు
- నాడు కేంద్ర సహకారం లేక బుట్టదాఖలు




నూతన సంవత్సర కానుకగా మేడ్చల్, శామీర్‌పేట వరకూ మెట్రో పొడిగింపు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర సర్కారు.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చేందుకు ఇప్పటికే నిర్ణయించిన ఎలివేటెడ్ కారిడార్లను డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లుగా మార్పు చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా హెచ్‌ఎండీఏ.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి డిజైన్లు రూపొందించింది. ఈమేరకు.. శామీర్‌పేట మార్గంలో 12.1 కిలోమీటర్ల మేర.. కండ్లకోయ మార్గంలో సుమారు 4 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లను నిర్మించనున్నారు. కొత్త డిజైన్ ప్రకారం.. కింద రోడ్డు, ఆ తర్వాత ఫ్లైఓవర్, ఆ పై మెట్రో రానుంది. దేశంలో ఒక్క నాగపూర్‌లో మాత్రమే ఈ తరహా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ఉంది. నిజానికి గత ప్రభుత్వ హయాంలోనే ఈ మార్గాల్లో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ల ప్రతిపాదనలు వచ్చాయి. అయితే, అందుకు ఆ మార్గంలో రక్షణ శాఖకు సంబంధించిన 150.414 ఎకరాల స్థలం కావాలని అప్పట్లో తేల్చారు. ఆ స్థలాలను ఇస్తే అందుకు బదులుగా 500 ఎకరాలు ఇస్తామని నాటి సర్కారు కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కానీ, కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో ఆ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. రేవంత్ సర్కారు కూడా నిరుడు ఈ మార్గాల్లో రెండు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని నిర్ణయించింది.


# బ్రాండ్‌గా తెలంగాణ!



- ట్రాఫిక్ నుంచి డ్రగ్స్, గంజాయి నియంత్రణ వరకూ
- అన్నింట్లో మన రాష్ట్రం ప్రత్యేకతను చాటాలి
- ఠాణాకో క్యూఆర్ కోడ్.. స్కాన్ చేసి ఫిర్యాదులు
- వాటిని క్రోఢీకరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- పేదలైనా, ధనికులైనా చట్టం, న్యాయం ఒకేలా ఉండాలి
- ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ టెక్నాలజీని వాడాలి
- ఒకే గొడుగు కిందకు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి
- ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసాను కల్పించాలి
- పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

'రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లలోని సిబ్బంది పనితీరు, వ్యవహార శైలిపై ఎప్పటికప్పుడు నివేదికలు సేకరించాలి. ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక 'క్యూఆర్' కోడ్ ఇవ్వాలి. ఫిర్యాదు చేయడానికి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లారని అనుకుందాం. అప్పుడు అక్కడి సిబ్బంది వారితో వ్యవహరించిన విధానాన్ని తెలిపేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడనుంది. దానిని స్కాన్ చేయగానే.. ఫోన్‌లోనే పలు ప్రశ్నలతో కూడిన ఒక పేజీ రావాలి. సంబంధిత వ్యక్తులు తమ అభిప్రాయాన్ని అందులో నమోదు చేస్తారు. ఇలా వచ్చిన అభిప్రాయాలను క్రోఢీకరించి, వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయం.. ఆపై చర్యలు తీసుకుంటుంది" అంటూ పోలీసు శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. న్యాయం విషయంలో పేద, ధనిక అనే తేడా లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పేదవారైనా, ధనికులైనా ప్రభుత్వానికి అందరూ సమానమేనని, ఎట్టి పరిస్థితుల్లో న్యాయం ఏ ఒక్కరికీ చుట్టంగా వ్యవహరించకూడదని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతోపాటు ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసా కల్పించేందుకు అవలంభించాల్సిన విధానాలను వివరించారు. "ట్రాఫిక్ నియంత్రణ నుంచి మహిళల రక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, డ్రగ్స్, గంజాయిని అరికట్టే అంశం వరకూ ప్రతీ విషయంలో తెలంగాణ ఒక బ్రాండ్‌గా మారాలి. అందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ఇతర రాష్ట్రాలు కూడా ఏదైనా అంశంపై అధ్యయనం

## నిరంకుశ పాలనపై నిప్పురవ్వలమవుదాం



- మోసపూరిత కాంగ్రెస్‌పై పోరాట వెలుగులమవుదాం
- అరాచక హస్తం గద్దె దిగేదాకా అలుపెరుగని పోరాటమే
- పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాలపై, నిరంకుశ పాలనపై, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపై మన పోరాటం కొనసాగిద్దామని గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. గత ఏడాది కాలంగా కాంగ్రెస్ సర్కార్ పాలనా వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు ఆయన నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సందేశమిచ్చారు.

'ప్రాణ సమానులైన బీఆర్ఎస్ తోబుట్టువుల్లారా' అంటూ ప్రారంభించిన కేటీఆర్.. గత ఏడాదిపాటు చేసిన పోరాటాలను, నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే రానున్న రోజుల్లోనూ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.


# ఇదేం ఫార్ములా?

- సంబంధం లేకుండా ఒప్పందం..
- నిబంధనలు పాటించకుండా చెల్లింపులు
- ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణకు త్రైపాక్షిక ఒప్పందం
- ప్రభుత్వ బాధ్యత కేవలం సివిల్ పనుల నిర్వహణే
- ఎఫ్ఈవోకు చెల్లింపులు చేయాల్సింది స్పాన్సరర్
- నష్టాలు వస్తున్నాయంటూ పక్కకి తప్పుకొన్న ఏస్ నెక్స్ట్ జెన్
- సంబంధం లేకపోయినా.. ఆ బాధ్యత నెత్తికెత్తుకున్న సర్కారు
- సంబంధమే లేని హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి 46 కోట్లు
- ఆర్థిక శాఖ, క్యాబినెట్ ముద్ర లేకుండా డాలర్లలో చెల్లింపులు
- ఆర్బీఐ అనుమతి తప్పనిసరి.. అది లేకుండానే నిధుల బదిలీ
- త్రైపాక్షిక ఒప్పందానికి నాలుగు నెలల ముందే పుట్టిన కంపెనీ
- గ్రీన్ కో డైరెక్టర్లు ప్రమోటర్లు.. పెయిడప్ క్యాపిటల్ 2 లక్షలే
- క్రీడలు, ఫార్ములా ఈతో సంబంధం లేకుండానే ఆ బాధ్యతలు
- అడుగడుగునా ఉల్లంఘనలు.. వాటిపైనే ఏసీబీ దృష్టి



మీకు రెండు ఎకరాల ఖాళీ స్థలం ఉంది! అందులో ఎగ్జిబిషన్ పెట్టుకుంటానని ఓ వ్యక్తి వచ్చాడు! భూమిని చదును చేసి ఇవ్వాలని షరతు పెట్టాడు! మీ ఇద్దరి మధ్య మరో వ్యక్తి వచ్చాడు! ఎగ్జిబిషన్‌కు అయ్యే ఖర్చు తాను భరిస్తానని, లాభనష్టాలకు తనదే బాధ్యతని చెప్పాడు. ఇందులో భాగంగా ఎగ్జిబిషన్ పెట్టుకున్న వ్యక్తికి నిర్దిష్ట మొత్తం చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. ఈ మేరకు ముగ్గురూ ఒప్పందం చేసుకున్నారు. నాలుగు రోజులు గడిచింది! మధ్యలో వచ్చిన వ్యక్తి నష్టం వస్తోందంటూ వెళ్లిపోయాడు. భూమిని ఇవ్వడమే కాకుండా అప్పుడు ఆ వ్యక్తి చెల్లించాల్సిన డబ్బులను కూడా మీరే చెల్లిస్తారా!? మీ జేబులో డబ్బులు కాకుండా మీ దగ్గర ఉన్నాయని మీ ఇంటి పక్క వ్యక్తి డబ్బులు ఇచ్చేస్తారా!? ఎగ్జిబిషన్ ప్రచారానికి సంబంధించి ఏమాత్రం అనుభవం లేని వ్యక్తితో మీరు ఒప్పందం చేసుకుంటారా!? చేసుకోరు కదా.. కానీ, ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది అచ్చంగా ఇదే!! ఫార్ములా ఈ-కారు రేసును హైదరాబాద్‌లో నాలుగు విడత (9, 10, 11, 12 సెషన్లలో)ల్లో నిర్వహించడానికి పురపాలక శాఖ, ఫార్ములా ఈ ఆర్గనైజేషన్ (ఎఫ్ఈవో) ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం పురపాలక శాఖ పాత్ర చాలా పరిమితం. రేస్ ట్రాక్ నిర్మించడం, ఇతర సివిల్ పనులు మాత్రమే పురపాలక శాఖ బాధ్యత. ఈ-కారు రేస్‌ను నిర్వహించేది ఫార్ములా ఈ ఆర్గనైజేషన్. తాను ప్రమోటర్‌గా ఉంటానని, అందుకయ్యే వ్యయాన్ని ఎఫ్ఈవోకు చెల్లిస్తానని ఏస్ నెక్స్ట్ జెన్ అనే సంస్థ ముందుకు వచ్చింది. రేస్ వాణిజ్య వ్యవహారాలను తాను చూసుకుంటానని చెప్పింది. ఈ మేరకు మూడు పార్టీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది.

## సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో గురుకులాలు



- మహిళా సాధికారత.. ఆడబిడ్డల విద్యకు పూలే విధానాలే మార్గదర్శనం చేశాయి
- సకల కాలాల్లో సావిత్రీబాయి ఆదర్శం
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

సకల రంగాల్లో బహుజనులను కట్టడిచేసే సామాజిక, సంప్రదాయ నిర్బంధాలను బద్దలుకొట్టి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు కొనియాడారు. చదువులతల్లి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చేసిన సామాజిక కృషిని గుర్తుచేసుకున్నారు. స్త్రీ జాతి ఔన్నత్యం కోసం, అణచివేతకు గురైన కులాల స్వేచ్ఛ కోసం మహాత్మా జ్యోతారావు పూలే, సావిత్రీబాయి పూలే దంపతులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మెజారిటీ ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా మార్పు చెందడానికి, వారి హకులను కాపాడేందుకు, త్యాగాలు చేసిన భారతీయ మహనీయుల్లో పూలే దంపతులు ముందు వరుసలో ఉంటారని కొనియాడారు.

## ఆసియాలో వరస్ట్ ట్రాఫిక్ నగరాల్లో బెంగళూరు టాప్


బెంగళూరు: ఆసియాలో వరస్ట్ ట్రాఫిక్ ఉన్న నగరాల్లో బెంగళూరు టాప్‌లో నిలిచింది. నగరంలో 10 కిలోమీటర్ల ప్రయాణానికి డ్రైవర్లు సగటున 28 నిమిషాల 10 సెకండ్ల సమయాన్ని వెచ్చిస్తున్నారని టామ్ టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం బెంగళూరులో పౌరులు ట్రాఫిక్ రద్దీలో చిక్కుకుపోవడం వల్ల ఏడాదికి 132 గంటల సమయాన్ని అదనంగా వెచ్చించాల్సి వస్తున్నది. ఆసియాలో బెంగళూరు తర్వాత మహారాష్ట్రలోని పుణె నిలిచింది. ఇక్కడ 10 కి.మీ ప్రయాణానికి సగటు సమయం 27 నిమిషాల 50 సెకన్లు పడుతున్నది.



## హిమాచల్.. డౌన్‌ఫాల్ సబ్సిడీలకు మంగళం!

- గ్యారెంటీలకు కోత పెడుతున్న కాంగ్రెస్ సర్కారు
- 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ
- హామీని అమలు చేయకపోగా125 యూనిట్ల వరకు ఉన్న సబ్సిడీనీ ఎత్తివేసేందుకు యత్నం

సిమ్లా, జనవరి 2: గ్యారెంటీల పేరుతో హిమాచల్ ప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పథకాలు అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది.



# ఇదేం ఫార్ములా?

అంతే తప్పితే.. ప్రమోటర్ తప్పుకుంటే ఆ బాధ్యత ప్రభుత్వానిదని, ఎఫ్ఈవోకు చెల్లించాల్సిన డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలంటూ ఒప్పందంలో ఎక్కడా లేదు. అటువంటి నిబంధన కూడా లేదు. కానీ, రెండో విడత రేస్ నిర్వహణ సమయంలో స్పాన్సరర్ తప్పుకోవడంతో ప్రభుత్వమే స్పాన్సరర్ అవతారం ఎత్తింది. ఈ వ్యవహారంపై ఏసీబీ ప్రత్యేకంగా దృష్టి సారించింది.

**తనకు సంబంధం లేకపోయినా..**

తనకు ఏమాత్రం సంబంధం లేకపోయినా స్పాన్స రర్ అవతారాన్ని ప్రభుత్వం ఎత్తడం ఏమిటనే అంశం ఇప్పుడు కీలకంగా మారింది. త్రైపాక్షిక ఒప్పందంలో భాగంగా మొదటి రేస్‌ను 2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ క్రమంలో రేస్ ట్రాక్, సివిల్ పనులకు పురపాలక శాఖ రూ.12 కోట్లను మాత్రమే ఖర్చు చేసింది. ఎఫ్ఈవోకు చెల్లింపులు, ఇతర నిర్వహణ ఖర్చులను ఎఫ్ఈవోకు చెల్లించడం స్పాన్సరర్ అయిన ఏస్ నెక్ట్స్ జెన్ బాధ్యత. కానీ, 2023 మేలో పదో సెషన్ నిర్వహించాల్సి ఉండగా.. నష్టాలు వస్తున్నాయంటూ ముందే ఆ కంపెనీ తప్పుకొంది. అప్పటికే 50 శాతం ఫీజు చెల్లించాల్సి ఉంది. దానిని చెల్లించలేదు. ఆ తర్వాత ఈవెంట్‌కు ముందే మరో 50 శాతం చెల్లించాలి. ఇందులో స్పాన్సర్ కంపెనీ విఫలమైతే.. 4 శాతం వార్షిక వడ్డీతో ఎఫ్ఈవోకు నష్టపరిహారం చెల్లించాలి. అయినా, ఏస్ నెక్ట్స్ జెన్ తప్పుకొంది. తనకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా ఆ బాధ్యతను పురపాలక శాఖ నెత్తికి ఎత్తుకుంది. పదో సెషన్‌కు సంబంధించి రూ.46 కోట్లను ఎఫ్ఈవోకు చెల్లించింది. ఆ చెల్లింపులను కూడా పురపాలక శాఖ నుంచి చేయలేదు. హెచ్ఎండీఏ బాధ్యతలు కూడా తానే చూస్తుండడంతో అప్పటి పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ ఆ నిధులను హెచ్ఎండీఏ ఖాతా నుంచి చెల్లించారు. అంతేనా.. లండన్‌కు చెందిన ఎఫ్ఈవోకు డాలర్లలోనే చెల్లింపులు చేశారు. నిజానికి, డాలర్లలో చెల్లింపులు చేయాలంటే అందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి ఉండాలి. కానీ, దానిని తీసుకోలేదు. ఇక్కడ తనకు ఏమాత్రం సంబంధం లేకపోయినా స్పాన్సర్ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుని.. స్పాన్సరర్ చెల్లించాల్సిన డబ్బులను ఎఫ్ఈవోకు ప్రభుత్వమే చెల్లించడంపై ఏసీబీ కూపీ లాగుతోంది.

**ఏమాత్రం అనుభవం లేకుండానే..**

ఫార్ములా ఈ కారు రేసును స్పాన్సర్ చేయడానికి ఏస్ నెక్ట్స్ జెన్ అనే కంపెనీ ముందుకు వచ్చింది కదా! ఆ కంపెనీ పూర్వాపరాలూ ఇప్పుడు కీలకంగా మారా యి. కేవలం రూ.2 లక్షల మూలధనంతోనే ఆ కంపెనీ ఏర్పాటైంది. అది కూడా ఒప్పందం కుదుర్చుకోవడానికి కేవలం నాలుగు నెలల ముందే. గ్రీన్ కోలో డైరెక్టర్లుగా ఉన్న వ్యక్తులు వ్యక్తిగత హోదాలో ఈ కంపెనీని ఏర్పాటు చేశారు. ఫార్ములా ఈ కారు రేసుకు సంబంధించి త్రైపాక్షిక ఒప్పందం 2022 అక్టోబరు 25న జరిగితే.. దానికి కేవలం 4 నెలల ముందు అంటే.. జూన్ 29న రూ.2 లక్షల పెయిడ్ అప్ క్యాపిటల్‌తో ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీని రిజిస్టర్ చేశా రు. కంపెనీ డైరెక్టర్లుగా అనిల్ కుమార్ చలమలశెట్టి, మహేశ్ కొల్లి ఉన్నారు. వీరిద్దరూ దేశంలోనే అతి పెద్ద ఎనర్జీ కంపెనీ అయిన గ్రీన్‌కోలో డైరెక్టర్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నిజానికి, గ్రీన్ కో వ్యాపారానికి, ఏస్ నెక్ట్స్ జెన్‌కు, ఫార్ములా ఈ కారు రేస్ నిర్వహణకూ ఎలాంటి సంబంధం లేదు. అయినా.. తమకు తెలియని స్పోర్టింగ్, రిక్రియేషన్ కంపెనీని అనిల్, మహేశ్ ఎందుకు ప్రారంభించారు? కేవలం స్పాన్సరర్ అవతారం ఎత్తడానికే ఏస్ నెక్ట్స్‌జెన్ కంపెనీ ఏర్పాటైందా? తెర వెనక తతంగం ఏమిటి? అన్న విషయాలపై ఇప్పుడు ఏసీబీ లోతుగా దృష్టిపెట్టింది. ఒప్పందాన్ని రద్దు చేసుకోకుండా.. ఎఫ్ఈవోకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించకుండా ఎందుకు తప్పుకొందనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారం వెనక ఎవరు ఉన్నారనే అంశంపై దృష్టిసారించారు.

**తప్పు మీద తప్పు**

ఇప్పటి వరకూ స్పాన్సరర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ తమకు చెల్లించాల్సిన డబ్బులను ఇవ్వలేదంటూ ఎఫ్ఈవో ప్రతినిధులు పురపాలక ముఖ్యకార్యదర్శి అర్వింద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పాన్సరర్ ఉంటే పదో సెషన్‌ను పూర్తి చేయవచ్చని సూచించారు. దాంతో, పురపాలక శాఖ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని అప్పటి పురపాలక మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. పురపాలక శాఖకు ఏమాత్రం సంబంధం లేకపోయినా.. స్పాన్సర్ బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలంటూ అప్పట్లో నిర్ణయించారు. ఈ మేరకు పదో సెషన్‌కు సంబంధించి పురపాలకశాఖ స్పాన్సరర్‌గా ఉ ంటుందం టూ సంబంధిత ఫైల్‌ను 2023 సెప్టెంబరు 27న అప్పటి మంత్రి కేటీఆర్‌కు చేరింది. పదో సెషన్ నిర్వహణకు ఎఫ్ఈవోకు 90 లక్షల పౌండ్లు చెల్లించడానికి అనుమతిని కోరుతూ దీనిలో పేర్కొన్నారు. దీనిపై కేటీఆర్ సంతకం చేశారు. తద్వారా స్పాన్సరర్ బాధ్యతను కూడా పురపాలక శాఖ నెత్తికెత్తుకొంది. ఇందుకుగాను ఎఫ్ఈవోకు పన్నులతో కలిపి రూ.56 కోట్లు చెల్లించారు. ఇక్కడే మరో రెండు అంశాలు కూడా ఉన్నాయి. నిజానికి, ఇక్కడ పురపాలక శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు క్యాబినెట్ నుంచి అనుమతి తీసుకోవాలి. కానీ, దానిని తీసుకోలేదు. పైగా, పురపాలక శాఖ నుంచి కాకుండా హెచ్ఎండీఏ ఖాతా నుంచి ఆ చెల్లింపులు చేశారు. హెచ్ఎండీఏకు, ఫార్ములా ఈ కారు రేస్ నిర్వహణకు అస్సలు ఏమాత్రం సంబంధం లేదు. కానీ, దాని ఖాతా నుంచి చెల్లింపులు చేయడంపై ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే, హెచ్ఎండీఏ బ్యాంకు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు డాలర్లలో చెల్లింపులు చేశారు. ఇలా ఓ విదేశీ సంస్థకు డాలర్లలో చెల్లింపులు చేస్తే.. అందుకు ఆర్బీఐ నుంచి అనుమతి తీసుకోవాలి. కానీ, దాని నుంచి ఎటువంటి అనుమతులూ తీసుకోకపోవడం నిబంధనల ఉల్లంఘనగా ఏసీబీ హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొంది. ప్రైవేటు స్పాన్సరర్ పాత్రలోకి పురపాలక శాఖ చేరడం నుంచి డాలర్లలో చెల్లింపుల వరకూ అన్నింటా పూర్తిస్థాయిలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని దర్యాప్తు అధికారులు గుర్తించారు. సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన, క్యాబినెట్ అనుమతి తీసుకోకపోవడం, రెండో ఒప్పందం అమల్లోకి రావడానికి ముందే ఆర్థిక శాఖ అనుమతి లేకుండా రెండు విడతలుగా ఎఫ్ఈవోకి డబ్బు చెల్లించడం, తదితర విషయాలన్నీ అనుమానాస్పదంగా ఉన్నాయని కౌంటర్ అఫిడవిట్‌లో స్పష్టం చేశారు.

**అది వ్యక్తిగత ఒప్పందమే..**

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం తమ దృష్టికి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఈ త్రైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసింది. ఒప్పందం రద్దు చేసినందుకు తమకు పరిహారం చెల్లించాలంటూ ఎఫ్ఈవో సంస్థ బ్రిటన్లోని ఆర్బిట్రేషన్ కోర్టులో దావా వేసింది. మిగిలిన నిధులు చెల్లించకపోతే ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లేనని సర్కారుకు లేఖ కూడా రాసింది. దీనిపై ప్రభుత్వం ఘాటుగా స్పందించింది. 'మీకు పరిహారం కట్టడం కాదు. ఇప్పటికే తీసుకున్న ప్రజాధనాన్ని తిరిగి ఇవ్వాల్సిందే. గతంలో ఫార్ములా–ఈ ఒప్పందం వ్యక్తిగతంగా ఓ అధికారితో చేసుకున్నది మాత్రమే. దానికి ప్రభుత్వ అనుమతి కానీ, ఆర్థిక శాఖ అనుమతి కానీ లేవు. ఇప్పటికే చేసిన చెల్లింపులే ఓ మోసం. ఆర్థిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్యాబినెట్‌కు ఎలాంటి సంబంధం లేకుండా ఓ వ్యక్తి చెల్లింపులు చేశారు. సదరు అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నాం. ఆ అధికారి ఇప్పుడు విచారణ ఎదుర్కొంటున్నారు" అంటూ ఎఫ్ఈఓకు మున్సిపల్, పట్టణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ పంపిన లేఖలో బదులిచ్చారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా వ్యక్తిగత ఒప్పందం కావడంతో ఒప్పంద ఉల్లంఘన ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కాకుండా వ్యక్తిగతంగా ఒప్పందం చేసుకుని రూ.46 కోట్లు తీసుకున్నారని, ఆదాయపు పన్ను శాఖకు రూ.8 కోట్లు చెల్లించాల్సి వచ్చిందని, మొత్తం రూ.56 కోట్ల ప్రజాధనాన్ని తిరిగి వెనక్కి ఇచ్చేయాలని అందులో స్పష్టం చేశారు. లేకపోతే చట్టపరమైన చర్యలకు సిద్ధం కావాలని హెచ్చరించారు. దాంతో, సదరు సంస్థ వెనక్కి తగ్గింది. ఆర్బిట్రేషన్ పిటిషన్‌ను ప్రస్తుతానికి ఉపసంహరించుకుంది.

**ఈ-మెయిళ్లు తవ్వితీస్తున్న ఏసీబీ**

ఫార్ములా–ఈతో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ మెయిల్స్ ద్వారా సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలపై అవినీతి నిరోధక శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఫార్ములా–ఈ ప్రతినిధులు రాష్ట్రానికి రావడం నుంచి ఒప్పందం రద్దు అయ్యేంతవరకు సాగించిన లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాలను జల్లెడ పడుతోంది. ఇందులో ప్రారంభంలో జరిగిన ఒప్పంద చర్చల మెయిల్స్ కూడా ఉన్నాయి. సదరు చర్చల్లో తాను లేనని, అధికారులు చెప్పారనే తాను సంతకాలు చేశానని మాజీ మంత్రి కేటీఆర్ వాదిస్తుండడంతో ఆయన ప్రత్యక్ష పాత్ర ఉందని నిరూపించే ఈ–మెయిళ్లను కూడా ఏసీబీ సేకరించింది. గత ఒప్పందాలపై జరిగిన చర్చల్లో అర్వింద్ కుమార్‌తోపాటు కేటీఆర్ కూడా పాల్గొన్నారని, వారి సమక్షంలోనే అంతా ఖరారైందని ఫార్ములా–ఈ సంస్థ పేర్కొన్న ఈ–మెయిళ్లను ఏసీబీ సేకరించింది.

## సావిత్రీబాయి ఫూలే స్ఫూర్తితో గురుకులాలు

సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో దళిత, బహుజన వర్గాలను మరింత భాగస్వామ్యం చేసే దిశగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పదేండ్ల అనతికాలంలో కుదురుకున్నదని తెలిపారు. మహాత్మా ఫూలే దంపతుల ఆశయాలకు అనుగుణంగా చేపట్టిన నాటి బీఆర్ఎస్ కార్యాచరణ నేడు ఫలితాలు ఇస్తున్నదని గుర్తుచేశారు. దళిత, బహుజన వర్గాలకు పట్టుకొమ్మలైన పల్లె తెలంగాణ నేడు ప్రగతిపథంలో పయనిస్తూ భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేసిందని వివరించారు.

**మహిళా సాధికారత కోసం**

గురుకుల విద్యతో సహా బడుగు వర్గాల బిడ్డలను భావితరాలకు ప్రతినిధులుగా తీర్చిదిద్దాలనే దార్శనికతతో విద్యారంగంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన పునాదిలో సావిత్రీబాయి ఫూలే దంపతుల ఆశయాలు ఇమిడి ఉన్నాయని కేసీఆర్ స్పష్టంచేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రపంచస్థాయి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవడానికి ప్రత్యేక గురుకులాలు, జూనియర్, డిగ్రీ కళాశాలలను స్థాపించామని గుర్తుచేశారు. మహిళా సాధికారత కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందని వివరించారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సబ్బండ వర్గాల్లో నిత్య చైతన్యాన్ని నింపడమే సావిత్రీబాయి ఫూలే వంటి మహనీయులకు మనం అందించే ఘన నివాళి అని కేసీఆర్ పేర్కొన్నారు.

## హిమాచల్.. డౌన్‌ఫాల్ సబ్సిడీలకు మంగళం!

ఎన్నికల్లో గెలిస్తే ఖటాఖట్ పథకాలు అమలు చేస్తామని చెప్పిన ఆ పార్టీ ఇప్పుడు పథకాల గుదిబండను మోయలేక కత్తెర్లు పెడుతున్నది. తాజాగా విద్యుత్తు సబ్సిడీలపై కాంగ్రెస్ సర్కారు కన్ను పడింది. హిమాచల్ ప్రదేశ్‌లో 125 యూనిట్ల వరకు విద్యుత్తు సబ్సిడీ ఇచ్చే పథకం అమలవుతున్నది. తాము అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. 2022లో అధికారం చేపట్టిన ఆ పార్టీ ఇప్పటివరకు ఈ పథకాన్ని అమలు చేయలేదు. పైగా ఇప్పుడు 125 యూనిట్లకు ఇస్తున్న సబ్సిడీని సైతం ఎత్తేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది.

**సబ్సిడీ వదులుకోవాలంటూ వేడుకోలు**

సంపన్నులు, పన్ను చెల్లింపుదారుల పేరుతో సబ్సిడీలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా తన పేరిట ఉన్న ఐదు విద్యుత్తు కనెక్షన్ల సబ్సిడీలను వదులుకుంటున్నట్టు ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు ప్రకటించారు. సంపన్నులు సైతం సబ్సిడీలు వదులుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ చర్యలపై ఇప్పుడు ప్రతిపక్ష బీజేపీ మండిపడుతున్నది. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు హామీ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉన్న సబ్సిడీనే ఎత్తేసేందుకు కాంగ్రెస్ సర్కారు ఈ ఎత్తుగడ వేసిందని ఆరోపిస్తున్నది. హిమాచల్ ప్రదేశ్‌లో హోటళ్లు, పెద్ద వాణిజ్య సంస్థలకు ప్రస్తుతం అందుతున్న వివిధ సబ్సిడీలను ప్రభుత్వం గుర్తించింది. వీటిని సైతం ఎత్తేయాలని నిర్ణయించింది.

**హిమాచల్‌ను దివాలా తీయించిన కాంగ్రెస్**

10 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్‌ను దివాలా తీయించిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగుల వేతనాలు సైతం సమయానికి ఇవ్వలేని స్థితికి ప్రభుత్వం చేరుకుం ది. కేంద్రం నుంచి ప్రతినెలా నిధులు వచ్చే వరకు వేతనాలు ఇవ్వలేమని చెప్పిన సీఎం సుఖు.. 1లోపే చెల్లించాల్సిన జీతాలను 5న, పింఛన్లు 10వ తేదీన చెల్లిస్తామని ప్రకటించడం రాష్ట్ర ఆర్థిక స్థితికి అద్దం పడుతున్నది.

## 'నార్త్ సిటీ మెట్రో' మార్గంలో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు

ఈమేరకు సీఎం రేవంత్ అల్వాల్‌లో, కండ్ల కోయ వద్ద శంకుస్థాపన కూడా చేశారు. హైదరాబాద్–కరీంనగర్ మార్గంలో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ నుంచి శామీర్‌పేట వరకు వెస్ట్ మారేడుపల్లి, కారా?నా, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, హకీంపేట, తూంకుంట మీదుగా 18.100 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్‌ను ఆరు లేన్లుగా రూ.2232 కోట్లతో నిర్మించేందుకు పాలన అనుమతులు వచ్చాయి. ఇక జాతీయ రహదారి 44లోని హైదరాబాద్–నాగ్‌పూర్ మార్గంలో సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ నుంచి సుచిత్ర సమీపంలో ఉన్న డైరీ ఫామ్ రోడ్డు వరకు గల 5.320 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌ను ఆరు లేన్లుగా రూ.1580 కోట్లతో నిర్మించేందుకు పాలన అనుమతులిచ్చారు. ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణశాఖకు చెందిన 169.33ఎకరాలు కీలకంగా మారాయి. అందులో ఎయిర్‌పోర్టుకు చెందిన 23ఎకరాలు మినహా రక్షణశాఖకు చెందిన దాదాపు 126 ఎకరాల భూసేకరణ పూర్తయ్యింది. పదిరోజుల్లో పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని ఇటీవల హెచ్ఎండీఏ అధికారులు ప్రకటించారు. అయితే.. ఈ మార్గంలో తాజాగా.. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు 23కిలోమీటర్లు, జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 22కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఎలివేటెడ్ కారిడార్ల డిజైన్లను మార్చాలని ప్రభుత్వం సూచించింది. ఈమేరకు హెచ్ఎండీఏ అధికారులు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి డిజైన్లు రూపొందించారు. అయితే హెచ్ఎండీఏ ప్రతిపాదించిన రెండు ఎలివేటెడ్ కారిడార్లలో ఎంత వరకూ ఫ్లైఓవర్ మార్గం వస్తుందో.. అందులోనే డబుల్ డెక్కర్ నిర్మాణానికి అధికారులు డిజైన్లు చేసినట్లు తెలిసింది. రెండు ఎలివేటెడ్ కారిడార్లకు రూ.3812కోట్ల వ్యయం కానుండగా.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు నిర్మాణ వ్యయం మరింత పెరుగనుంది.

**ఏ మార్గంలో ఎంతంటే..**

హైదరాబాద్–కరీంనగర్ మార్గంలో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ నుంచి శామీర్‌పేట వరకు 18.1 కిలోమీటర్ల మేర ఆరులైన్లతో రోడ్డు విస్తరణ చేయనుండగా, ఇందులో 12.1 కిలోమీటర్లు మాత్రమే ఎలివేటెడ్ కారిడార్ రానుంది. ఈ 12.1 కిలోమీటర్ల మేర డబుల్ డెకర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేయనున్నారు. ఈ మార్గంలో పరేడ్ గ్రౌండ్ నుంచి హకీంపేట ఎయిర్‌పోర్టు వరకు ఫ్లైఓవర్ రానుండగా.. ఎయిర్‌పోర్టు వద్ద 450 మీటర్ల అండర్‌పాస్ రానుంది. ఆ తర్వాత శామీర్‌పేట వరకూ ఆరు కిలోమీటర్లకు పైగా రోడ్డు విస్తరణ మాత్రమే చేయనున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టు వద్ద ఎలివేటెడ్‌లో మెట్రో నిర్మాణానికి అనుమతులుంటాయా? లేదా? అనే అంశంపై రక్షణ శాఖ అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. హకీంపేట తర్వాత శామీర్‌పేట వరకూ ఎలివేటెడ్‌లోనే మెట్రో రానుంది. ఇక.. జాతీయ రహదారి 44లోని హైదరాబాద్–నాగ్‌పూర్ మార్గంలో సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ నుంచి సుచిత్ర సమీపంలో ఉన్న డైరీ ఫామ్ రోడ్డు వరకు 5.320 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ రానుండగా.. ఇందులో బేగంపేట ఎయిర్‌పోర్టు బాలంరాయ్ వద్దే దాదాపు 600 మీటర్ల మేర అండర్‌పాస్ రానుంది. ప్యారడైజ్ నుంచి ఫ్లైఓవర్ ప్రారంభమై ఎయిర్‌పోర్టు వద్ద అండర్‌పాసలోకి వెళ్లి.. ఆ తర్వాత మళ్లీ ఫ్లైఓవర్ ప్రారంభమై డైరీ ఫామ్ రోడ్డు వరకు రానుంది.

అయితే ఈ మార్గంలో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను హెచ్ఎండీఏ అధికారులు బేగంపేట ఎయిర్‌పోర్టు అండర్‌పాస్ దాటిన తర్వాత నిర్మించేలా డిజైన్ చేసినట్లు తెలిసింది. జేబీఎస్ నుంచి వచ్చే మెట్రో తాడ్‌బండ్ జంక్షన్‌కు చేరుకొని అక్కడి నుంచి హెచ్ఎండీఏ నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు కనెక్ట్ అయ్యే విధంగా డిజైన్ రూపొందించినట్టు సమాచారం. దాంతో సుచిత్ర సమీపంలోని డెయిరీ ఫామ్ రోడ్డు వరకు మాత్రమే డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ (సుమారు నాలుగు కిలోమీటర్లు) రానుంది. అయితే ఇప్పటికే ఎన్‌హెచ్ఏఐ అధికారులు కొంపల్లి నుంచి కండ్లకోయ వరకు మూడు ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు. కాబట్టి డైరీ ఫామ్ రోడ్డు తర్వాత సర్వీసు రోడ్డులో మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్‌లో నిర్మించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. కాగా.. డబుల్ డెకర్ ఫ్లైఓవర్ల పునాదులు, పిల్లర్లు, రోడ్డు మార్గాలను హెచ్ఎండీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్మించనున్నారు. ఆపై.. పిల్లర్లను కొంతమేర పెంచి మెట్రో మార్గాన్ని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) అధికారులు చేపట్టనున్నారు. ఇక.. ఈ ఫ్లై ఓవర్ల వెడల్పు 27 మీటర్లుగా ఉండనుంది. రెండువైపులా రోడ్డు మార్గం 10.5 మీటర్ల చొప్పున ఉండగా.. క్రాష్‌బారియర్లు 1 మీటర్ చొప్పున ఉండనున్నాయి. మధ్యలో నాలుగు మీటర్లలో.. మెట్రో పిల్లర్ ఉండనుంది.

## బ్రాండ్‌గా తెలంగాణ!

చేయాలంటే రాష్ట్రంవైపు చూడాలి. ఆ విధంగా రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా తయారు చేద్దాం" అని సీఎం రేవంత్ రెడ్డి పలు శాఖల ఉన్నతాధికారులకు నిర్దేశించారు. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధిలో శాంతిభద్రతల విభాగానిదే కీలకపాత్ర అని, ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, తెలంగాణను గంజాయి లేని రాష్ట్రంగా మార్చాలని తేల్చి చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, ఇప్పటికే అందుబాటులో ఉన్న 'షీ టీమ్'లను మరింత పటిష్ఠం చేయాలని చెప్పారు. మహిళలకు ప్రభుత్వంపై ఒక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

**ట్రాఫిక్ నియంత్రణకు అత్యాధునిక టెక్నాలజీ**

రాష్ట్రంతోపాటు ప్రధానంగా రాజధాని హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. దీనికి సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలతోపాటు టెక్నాలజీని మరింతగా వినియోగించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఇకపై ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల్లో విధానాలపై చర్చించకూడదని, ఈ విషయంలో రాష్ట్రానికే ప్రత్యేక విధానం ఉండాలని వివరించారు. "ఇందుకు డ్రోన్ టెక్నాలజీని వాడుకోవాలి. ఏ కూడలిలో ఎన్ని వాహనాలు ఉన్నాయి? అవి వెళ్లేందుకు ఎంత సమయం పడుతుందనే అంశాన్ని బేరీజు వేసి సిగ్నల్స్ ఇచ్చే సెన్సర్లతో కూడిన డ్రోన్‌లను అందుబాటులోకి తీసుకు వచ్చే విషయంపై దృష్టి సారించాలి. తద్వారా ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ వేగంగా కదిలేందుకు అవకాశం ఉంటుంది" అని సీఎం అభిప్రాయపడినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పెద్ద పెద్ద కమ్యూనిటీలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్న ప్రాంతాల నుంచి ఉదయం, సాయంత్రం వచ్చి, వెళ్లే వాహనాలు, అవి ఒకేసారి బయటకు రావడంతో కలిగే ట్రాఫిక్ అంతరాయాల గురించి ప్రస్తావించినట్టు సమాచారం.

**వాన నీటిని ఒడిసిపట్టాలి**

హైదరాబాద్ మహా నగరంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడానికి మరిన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఆయన కన్హా శాంతివనాన్ని సందర్శించినప్పుడు అక్కడ ఉన్న 'రెయిన్ ఫారెస్ట్' (వర్షపు నీటిని ఒడిసిపట్టే) విధానాన్ని వివరించినట్లు తెలిసింది. ఆ విధంగానే వర్షపు నీటిని ఒడిసిపట్టాలని జీహెచ్ఎంసీ, మునిసిపల్ శాఖ అధికారులకు సూచించారు. నగరంలోని రాజ్‌భవన్ రోడ్డులో, ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేస్తున్న రెండు భూగర్భ వర్షపు నీటి ట్యాంకుల విషయాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. నీటి విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని సూచించినట్టు తెలిసింది. వానాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్‌వాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ శాఖ, హైదరాబాద్ వాటర్ బోర్డు, మెట్రో వ్యవస్థలన్నీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం హైడ్రాతోపాటు ఈ శాఖలన్నీ ఒకే గొడుగు కింద ఉండి పని చేయాలన్నారు.

## నిరంకుశ పాలనపై నిప్పురవ్వలమవుదాం

ఏడాది కాలంగా కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా, ప్రతి ఒకరికీ శిరస్సువంచి సలాం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. గెలుపు–ఓటములతో నిమిత్తం లేకుండా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కనబరిచిన కదనోత్సాహం.. రాష్ట్రస్థాయి నాయకత్వంలో మాటలకందని స్ఫూర్తిని నింపిందని చెప్పారు. రాష్ట్ర ప్రజల పక్షాన గులాబీ సైనికులు విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.

అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన తుగ్లక్ పాలనతో ఇబ్బందులు పడుతున్న అన్ని వర్గాల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తున్న గులాబీ శ్రేణులను ఆయన అభినందించారు. రైతన్నలు, నేతన్నలు, బడుగు బలహీనవర్గాలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పక్షాన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమరభేరి మోగించారని కొనియాడారు. నిరుద్యోగుల హకుల కోసం కాంగ్రెస్ సరారును నిలదీసి, ఆరు గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు.

**ప్రజల గుండెచప్పుడై**

%'మూసీలో మూటల వేట నుంచి లగచర్ల లడాయి దాకా అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన మీరు కొట్లాడారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడును అడుగుడుగునా మీరు ప్రతిధ్వనింపజేశారు' అని కేటీఆర్ పార్టీ శ్రేణులను కొనియాడారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు పార్టీ చేసిన పోరాటాలు.. చరిత్రపై చెరగని సంతకాలుగా నిలుస్తాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను అత్యంత సమర్థంగా తిప్పికొట్టిన సందర్భాలు పోరాటపథంలో నిలిచి ఉండే మైలురాళ్లు అని ఆయన అభివర్ణించారు. అసమర్థ, అనాలోచిత కాంగ్రెస్ విధానాలపై తెలంగాణ ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన 'జంగ్' సైరన్ ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించిందని గుర్తుచేశారు.

**అలుపెరుగని పోరాటాలతో**

%గులాబీ సైన్యం సాగించిన అలుపెరగని పోరాటాల వల్లే అదానీ ఆశజూపిన రూ.100 కోట్లను ప్రభుత్వం వెనకి ఇవ్వాల్సి వచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. లగచర్ల గిరిజనుల వేదన దేశం ముందు కాంగ్రెస్ నియంతృత్వాన్ని ఎండగట్టిందని చెప్పారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కుకలు చింపిన విస్తరిలా మార్చే కాంగ్రెస్ కుట్రలను అడుగడుగునా ప్రశ్నిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'పార్టీకి పునాది రాళ్లు శ్రేణులే. పార్టీ జెండాకు వెన్నెముక మీరే' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రేపటి తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై బీఆర్ఎస్ పక్షాన మెరిసే వజ్రాయుధాలు శ్రేణులేనని కొనియాడారు.

# సంపాదకీయం

## సన్నగిల్లుతున్న ప్రజాస్వామ్య విలువలు

అదుపులేని సంపదతో ఆధిపత్యం చెలాయిస్తున్న ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు కొదిమంది బిలియనీర్ల ముందు సాగిలపడటం, వారి గుప్పెట్లో 'ఆర్థిక నిరంకుశత్వం' కొనసాగడం ఆందోళన కలిగిస్తున్నది. కేవలం తమ అక్రమ సంపదకు రక్షణ కవచంగా మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థను తమ గుప్పెట్లో చీకించుకుంటున్న కొద్ది మంది బిలియనీర్ల వ్యవహారశైలి నిరంకుశ వ్యవస్థల అధినేతల కన్నా ప్రమాదకరంగా మారుతున్నది. ప్రజాస్వామ్యం, సామ్రాజ్యవాదం కూడలిలో ఒక వ్యక్తి స్థిరంగా న్యాయం, సమానత్వం కోసం తన స్వరం వినిపించగలగడం ఆశ్చర్యకరమే. అమెరికా సెనేట్‌లో తన మూడవ పదవీకాలం గడుపుతూ, అమెరికన్ కాంగ్రెస్ చరిత్రలో ఎక్కువ కాలం పనిచేసిన స్వతంత్ర సెనేటర్ బెర్నీ సాండర్స్ ఆర్థిక అసమానత, రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా పోరాటానికి పర్యాయపదంగా నిలుస్తున్నారు. 'చాలా తక్కువ సంఖ్యలో ధనవంతులైన బిలియనీర్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ భాగాన్ని కలిగి ఉన్నారు. దానిని నియంత్రిస్తున్నారు' అంటూ ప్రస్తుత పరిణామాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఐదు బిలియన్ల మంది పేదలుగా మారగా, అదే సమయంలో ప్రపంచంలోని ఐదుగురు ధనవంతులైన బిలియనీర్లు తమ సంపదను రెట్టింపు చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు. ఆయన ప్రకారం, ఈ బిలియనీర్లు ప్రతి గంటకు ఊహించలేని రేటుతో $14 మిలియన్ల సంపదను సేకరిస్తున్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుడైన ఎలోన్ మస్క్, కొన్ని నెలల్లోనే తన సంపదకు గత అమెరికా ఎన్నికల అనంతరం $ 120 బిలియన్లను జోడించాడు. సాండర్స్ స్పష్టమైన ఆగ్రహంతో 'ఈ సంపద దొరికిందా?' అని ప్రశ్నించారు. రెండవ ధనవంతుడైన జెఫ్ బెజోస్ కూడా వెనుకబడి లేదు. అదే కాలంలో అతని సంపద $ 67 బిలియన్లు పెరిగింది. మరో ఆందోళనకర పరిణామం దారుణంగా జరుగుతున్న పన్నుల ఎగవేత. పలు నివేదికలను ఉటంకిస్తూ, కేమన్ దీవులు వంటి ఆఫ్‌షోర్ పన్ను స్వర్గధామాలలో $32 ట్రిలియన్ల వరకు ఇటువంటి సంపన్నులు నిల్వ చేశారని, ఉద్దేశపూర్వకంగా తమ న్యాయమైన పన్నుల వాటాను చెల్లించకుండా తప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. 'వేరే మాటల్లో చెప్పాలంటే, ప్రభుత్వాలకు నిధులు తక్కువగా చేస్తూ, ఈ వ్యక్తులు పన్ను స్వర్గధామాలలో ట్రిలియన్ల కొద్దీ దాచిపెట్టారు' అని సాండర్స్ స్పష్టం చేశారు. 'మా (అమెరికా) ఇటీవలి ఎన్నికలను కొనుగోలు చేయడానికి కేవలం 150 మంది బిలియనీర్ కుటుంబాలు దాదాపు $2 బిలియన్లు ఖర్చు చేశాయి' అని సాండర్స్ తెలిపారు. ఈ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుగా ఎలోన్ మస్క్ $277 మిలియన్లు ఖర్చు చేసిన మొత్తాన్ని సాండర్స్ 'పెట్టుబడి' అని పిలిచారు. ఇది మస్క్ తన ప్రయోజనాల కోసం చెల్లించిన మొత్తంగా అభివర్ణించారు. రక్షణ కాంట్రాక్టర్లు కూడా ఈ వ్యవస్థలో భాగస్వాములు అని సాండర్స్ ఆరోపించారు. ఎన్నికల చక్రంలో $38 మిలియన్లు ఖర్చు చేసిన ఈ కార్పొరేషన్లు ఇప్పుడు ట్రిలియన్ డాలర్ల సైనిక బడ్జెట్ నుండి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నాయి. సాండర్స్ ప్రకారం, ఈ బడ్జెట్ వ్యర్థాలు, మోసాలతో నిండి ఉంది. ప్రజలకు జవాబుదారీతనం కంటే కొంతమందికి లాభాలకు ప్రాధాన్యత ఇస్తుంది. 'ఇది ప్రజాస్వామ్యం కాదు అని సాండర్స్ ప్రకటించారు. ఇది ఒక వ్యక్తి, ఒక ఓటు కాదు. ఇది మనమందరం కలిసి మన భవిష్యత్తును నిర్ణయించుకోవడం కాదు. ఇది ఒక సామ్రాజ్యవాదం అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో సైతం పరిస్థితులు అందుకు భిన్నంగా లేవు. మన ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేశామని, మరో రెండు, మూడేళ్ళలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబోతుందని ప్రధాని నరేంద్ర మోడీ గర్వంగా చెప్పుకుంటున్నారు. అదే సమయం లో గత ఐదేళ్లుగా 80 కోట్ల మంది పేదలకు రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తున్నామని, మరో నాలుగేళ్లు ఇవ్వబోతున్నామని తన ఉదారతను చాటుకుంటున్నారు. అంటే సుమారు 60% మంది ప్రజలు తిండి గింజల కోసం ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నట్లు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. నూతన ఆర్థిక సంస్కరణల అనంతరం గనులు వంటి సహజ వనరులు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి భారీ మౌలిక సదుపాయాలు అన్ని కొద్దీ మంది బిలియనీర్ల హస్తగతం అయ్యాయి. కేవలం ఐదు శాతం మంది మాత్రమే తమ సంపదను పలు రెట్లు పెంచుకోగలుగుతున్నారు. కానీ సుమారు 80% మంది ప్రజల జీవితాలు అగమ్యగోచరంగా నిలుస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 1950 తర్వాత సుమారు 70% మంది వరకు వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడుతూ మన జిడిపికి 59% వరకు సమకూరుస్తూ ఉండేవారు. అయితే నేడు వారి శాతం సుమారు 60 శాతం వరకు ఉన్నప్పటికీ వారి ఆదాయం మాత్రం జిడిపిలో 16 శాతానికి మించి లేదు. ఆ 16 శాతంలో కూడా నిఖార్సయిన వ్యవసాయం నుండి అందులో సగం 8% మాత్రమే. అంటే నేడు ప్రధాని చెబుతున్న మన ఆర్థికాభివృద్ధి అంత కొద్ది మందికి మాత్రమే పరిమితమవుతున్నది. అత్యధిక శాతం ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో మూడేళ్ళుగా రైతులు తమ డిమాండ్లపై ఆక్రందనలు చేస్తుంటే కనీసం వారితో చర్చలు జరిపేందుకు కూడా మన పాలకులకు తీరిక ఉండటం లేదు. మద్దతు ధరపై స్వయంగా ప్రధాన మంత్రి పార్లమెంట్ సాక్షిగా ఇచ్చినా హామీకి విలువలేకుండా పోయింది. రైతులను తీవ్రవాదులతో పోలుస్తూ ఆర్థిక నేరస్థులకు రాజమర్యాదలు చేస్తున్నారు. ప్రభుత్వ విధానాలను ఆర్థిక నేరస్థులే నిర్ణయించే ఓ విభ్రాంతికరమైన వ్యవస్థలు నేడు ప్రపంచంలో కొనసాగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులు నేడు ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడను సవాల్ చేస్తున్నాయి. తాజాగా అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలను చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై అక్కడి యువతలో విశ్వాసం సన్నగిల్లుతున్న ఆందోళనకర పరిస్థితులు వెల్లడి అవుతున్నాయి. ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలకు అండగా నిలబడుతూ వస్తున్న అమెరికా నేడు అన్ని దేశాలలోని 'నిషేధిత' ఉగ్రవాద, తీవ్రవాద, వేర్పాటువాద నేతలకు స్వర్గంగా మారుతుంది. అక్కడి విశ్వవిద్యాలయాలలో వారు బహిరంగంగా కార్యకలాపాలు జరుపుతున్నారు. పైగా హింసాయుత చర్యలకు దిగుతున్నారు. డెమొక్రాటిక్ అభ్యర్థి ఓటమికి ఇటువంటి పరిస్థితులే ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలకు గట్టి మద్దతుదారునిగా నిలబడిన అమెరికా ఇప్పుడు నిరంకుశ వ్యవస్థలను సహించ గలగడమో లేదా అవసరమైతే మద్దతు ఇచ్చేందుకు సిద్ధపడటంలో చేయగలుగుతుంది. దురదృష్టవశాత్తు బైడెన్ పరిపాలన యుద్ధనేరాలకు ఇజ్రాయెల్‌ను జవాబుదారీగా చేయడం లో విఫలం కావడంతోపాటు ఆర్థిక రంగంలో సాధించిన విజయాలను సగటు అమెరికా ఓటరుకు స్పష్టమైన ప్రయోజనాలుగా అనువదించడంలో స్పష్టమైన అసమర్థత కారణంగా డెమొక్రాట్ల పాలనపై భ్రమను మరింత తీవ్రతరం చేశాయి. ట్రంప్ స్పష్టంగా జాత్యహంకార, స్త్రీ ద్వేషపూరిత, 'అమెరికా ఫస్ట్' వాక్చాతుర్యంపై దృష్టి సారించారు. 2020 ఎన్నికలలో పోలింగ్ శాతం అంత ఎక్కువగా లేనప్పటికీ, 2024 పోల్స్‌లో ట్రంప్ వాషింగ్టన్ డిసితో సహా దాదాపు 50 రాష్ట్రాలలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై గణనీయమైన శాతం ఓట్లను సాధించారు. అమెరికాలో ప్రజాస్వామ్యంపై విశ్వాసం క్షీణించడం, అంతర్జాతీయ వ్యవహారాలలో ట్రంప్ నేతృత్వంలో వాషింగ్టన్ నిష్క్రమణ ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలపై పడే అవకాశం ఉంది. 'అమెరికాలో ప్రజాస్వామ్య సూత్రాలపై బలహీనమైన నమ్మకం ప్రపంచవ్యాప్తంగా నిరంకుశ పాలనలకు ధైర్యంగా మారుస్తుంది. ముఖ్యంగా ఆసియాలో ప్రజాస్వామ్య సంస్థల స్థిరత్వాన్ని సవాలు చేస్తోంది. ఆసియా దేశాలు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ శక్తి గతిశీలత, చైనా ప్రభావం పెరుగుతుండడంతో, బలమైన అమెరికా నాయకత్వం అదృశ్యమయ్యే బలమైన సంభావ్యత ప్రజాస్వామ్య పథాలకు ప్రమాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది' అని ప్రముఖ మానవ హక్కుల, ప్రజా స్వామ్య ఉద్యమ నాయకురాలు సూసన్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతంలో రక్షణ వ్యయం తగ్గించాలనే విధానాన్ని ట్రంప్ ప్రకటించడంతో తైవాన్, దక్షిణ కొరియాలతో అమెరికా సంబంధాలు ఆందోళనకరంగా మారే అవకాశాలు ఉన్నాయి. చైనా– అమెరికాల మధ్య సమన్వయ వేదికగా ఉంటూ వస్తున్న ఆసియన్ ఇప్పుడు చైనా వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. దక్షిణాసియాలో, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పట్ల ట్రంప్ ప్రదర్శించే నిర్లక్ష్యం అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్లకు ధైర్యం ఇస్తుంది. ఇటీవల దారుణమైన పాలన మార్పును సాధించిన బంగ్లాదేశ్ వంటి దేశాలకు సవాళ్లను కలిగిస్తుంది. ఆర్థికంగా, ముఖ్యంగా పాకిస్తాన్‌లో చైనా ప్రభావాన్ని నిరోధించడంపై ట్రంప్ దృష్టి భారత దేశానికి ప్రయోజనం చేకూర్చవచ్చు.

# మహోజన మాతృమూర్తి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే.



ఆమె సాహసోపేత జీవితాన్ని స్త్రీల జీవితాలను అక్షరదీపమై వెలిగిన భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం ఆమె భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనత కెక్కిన మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి. కుల మతాల పేర్లతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్మజాతి ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధంగి ఆమె భర్తకు తగ్గ భార్యగా సావిత్రిబాయి పూలే కూడా ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నారు. భారత మహిళా విద్యకు పెద్ద పీట వేస్తూ ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలల్లో సైతం ప్రారంభించిన ధీరాశాలి ఆమె. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళలలో ఎందరికో స్ఫూర్తిని కల్పించిన విప్లవ మాతృమూర్తి. ఆమె చదువుల తల్లి సావిత్రిబాయి పూలే.

భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి సావిత్రిబాయి పూలే సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.., పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. మంచి వక్త.. కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి.. యుక్తవయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి. స్త్రీపురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత చాలా గొప్పది. ఆమె తన భర్తకు తోడునీడగా నడవడం మాత్రమే కాక, స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి. ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజనశీలిగా స్ఫూర్తిదాయినిగా ఎదిగిన నాయకురాలు, 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ముందు కులం, వర్గం, లింగవివక్ష వంటి శక్తులన్నీ తలవంచక తప్పలేదు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు నడిపారు. వితంతువులకు వివాహాలు నిర్వహించారు. సమాజంలో స్త్రీలు దళిత బహుజనులు అక్షరాలు కూడా దిద్దనివ్వని అంధకార యుగమది అక్షరాస్యతతో పాటు అజ్ఞానం మూఢ నమ్మకాలు దళిత బహుజన సమాజాన్ని చిత్రహింసలు పెడుతున్న సందర్భం అది. ఆ సమాజంలోని దళిత బహుజన పురుష చదువు నేర్చుకోకోడదని బ్రాహ్మణవాద మత గ్రంథాలు శాసిస్తున్నాయి. స్త్రీల దుస్థితి గురించి వర్ణించ వీలుకాదు . దళిత స్త్రీలు బ్రాహ్మణ స్త్రీలే కాదు బ్రాహ్మణ వర్గానికి చెందిన స్త్రీలు కూడా చదవడానికి వీలు లేదని ఆదర్శ శాస్త్రాలు అడ్డుపడుతున్న యుగమది . అట్లాంటి అంధకార యుగంలో ఒక "వేగుచుక్కలా " సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర దగ్గర్లోని సతారా జిల్లా ఖండాల ప్రాంతంలో గల నయాగావ్ లో 1831 జనవరి 3 న సావిత్రిబాయి జన్మించింది. తొమ్మిదేండ్ల వయస్సున జ్యోతిరావుపూలేను వివాహమాడింది. నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. విద్యాజ్ఞానం నేర్పి సామాజికో పాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. 1847 నాటికి భర్తతో కలిసి శూద్రకులాల బాలికలకోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేది. అయినా రోజూ వేధింపులకు విసిగి ఒకరోజు ఒకడి చెంప పగులకొట్టింది. పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమా నికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభిం చాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటా యించాడు. కొంత మంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహ ణకు సహకరించారు. 1851లో మరల పాఠశాల ప్రారంభించారు. బాలికల చదువు కోసం, విద్యాభి వృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. పిల్లల్ని కనాలనే కోరికని త్యజించి ప్రపంచమే ఇల్లుగా చేసుకొని అనాథల్ని, అక్రమ సంతానంగా పుట్టి రోడ్లపాల్కెన బిడ్డల్నే తన బిడ్డలుగా చేసుకుంది సావిత్రీబాయి. 19వ శతాబ్దంలో కుల వ్యతిరేక ఉద్యమాల్లో స్త్రీ హక్కుల పోరాటంలో సావిత్రిబాయి నిర్వహించినపాత్ర మరువలేము. నాటి సామాజికోద్యమాలలో నాయకత్వ స్థానాల్లో నిలిచిన ఏకైక మహిళ సావిత్రిబాయి. బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోని ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో శూద్రుల పక్షపాతిగా అగ్రభాగాన నిలిచి మహిళలను చైతన్యులను చేశారు. 1852లోనే మహిళాసేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, శూద్రబాలికలు అందరూ తమ బిడ్డలేనని భావించారు. 1874లో ఒక బ్రాహ్మణ వితంతువు బిడ్డను పూలే దంపతులు దత్తపుత్రుడిగా స్వీకరించారు. ఒక బ్రాహ్మణ వితంతువు గర్భవతి కాగా ఆత్మహత్యకు ప్రయత్నించిన ఆమెను పూలే దంపతులు రక్షించి ఆమెకు కలగబోయే బిడ్డను తాము పెంచుతామని భరోసా ఇచ్చి, పుట్టిన ఆ బిడ్డకు యశ్వంత్ అనే పేరుపెట్టి పెద్దవాడిని చేసి డాక్టర్‌ను చేశారు. 1873లోనే సత్యశోధక్ సమాజం మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. భార్యను కోల్పోయిన ఒక యువకుడికి తన స్నేహితురాలి బిడ్డతో పెండ్లి చేశారు సావిత్రిబాయి. పురోహితుడు లేకుండా ఒక వివాహం జరపడం చరిత్రలోనే మొదటిసారి. భారతదేశ చరిత్రలోనే ఎన్నదగిన సామాజిక విప్లవకారుడిగా కీర్తించబడ్డ జ్యోతిబా పూలేకి అన్ని రకాలుగా తన అండదండల్నిచ్చింది. భర్తతోపాటు తాను కూడా అన్ని కష్టాల్ని అవమానాల్ని సహించింది. సావిత్రీబాయి ప్రపంచ చరిత్రలోనే భర్తతోపాటు ఉద్యమ జీవితంలో కలిసి నడిచిన ఆదర్శ సహచరిగా ఆమె నిలిచిపోయింది. సావిత్రిబాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకితమైంది. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదు. వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేసింది. అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పా టు చేయించింది. సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వితంతు వివాహాలు జరిపించింది. 1890లో భర్త జ్యోతిరావు పూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే తానే చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఆమె తెగువకు యావత్ భారతదేశం దిగ్భ్రాంతి చెందింది. 1896–97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగువ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించింది. 1897వ సంవత్స రం, మార్చి 10న ఒక పిల్లవాడికి సేవ చేస్తుండగా ఆమెకు ఆ వ్యాధే సోకి మరణించింది. సావిత్రిబాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, చక్కటి ఆలోచనలు, త్యాగం, సేవ, నిబద్ధత కలిగిన మహిళ. 1854లో కావ్యపూలే అనే ఒక కవితా సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేది. సూటిగా, సరళంగా ప్రకృతి వర్ణన జానపద కళలు, ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె. 1891లో ప్యావన్‌కాశీ సుభోధ్ రత్నాకర్ 11 పేరిట కవితా సంపుటిని ప్రచురించారు. పండుగలు, పబ్బాలు వంటి ఆర్భాటాలకోసం శక్తికి మించిన ఖర్చులుచేసి అప్పులపాలయ్యే వాళ్ళను విమర్శిస్తూ "కర్జ్" అనే వ్యాసం రాశారు. మూఢ విశ్వాసాలు ఆచరించినంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పురాదని గుర్తించి హేతుబద్ధత కవితల్లో ప్రతిబింబించేవారు. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రీబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే ఉంటుంది.



నరేష్ జాటోత్.

# మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం




డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

శరీరం, మనస్సు, ఆత్మల సమతుల్యత మీదనే వ్యక్తుల సంపూర్ణ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని మనకు తెలుసు. మన శారీరక, మానసిక ఆరోగ్య సంరక్షణకు దోహదపడే దిన చర్యల్లో నడక, పరుగు, యోగా, సైక్లింగ్, ధ్యానం, ఆత్మావలోకనం, సృజనశీల కార్యక్రమాలు, వ్యాయామాలు లాంటి అంశాలు వస్తాయి. విద్యాలయాల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నిత్యం గుర్తుచేసే నినాదం "ఆరోగ్యకర శరీరంలో ఆరోగ్యకర మనస్సు(సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ)" మనకు గుర్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరణ ప్రకారం "ఒక వ్యక్తి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, భావోద్వేగ, సామాజిక సమ్మిళిత ఆరోగ్యమే అసలైన సంపూర్ణ ఆరోగ్యమని" నిర్వచించింది. రోగం లేదా జ్వరం లేకపోవడం మాత్రమే సంపూర్ణ ఆరోగ్యానికి సంకేతం కాదని, మానసిక ఆరోగ్యం కూడా అత్యవసరమని తెలుస్తున్నది. మన శారీరక, మానసిక ఆరోగ్య ప్రాధాన్యాన్ని అవగాహన పరచడానికి ప్రతి ఏట 03 జనవరిన "అంతర్జాతీయ మనస్సు–శరీర ఆరోగ్య దినం (ఇంటర్నేషనల్ మైండ్–బాడీ వెల్‌నెస్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. మన శారీరం, మనస్సు, ఆత్మల సంతులిత సామరస్య ఆరోగ్యంపై మన భావోద్వేగాలు, పనులు, ఆధ్యాత్మిక ఆలోచనలు, అనుభవాలు, ధ్యేయాలు, నమ్మకాలు, అలవాట్లు, దిన చర్యలు ప్రభావాన్ని చూపుతాయి. 2025 నూతన సంవత్సరం అడుగిడుతున్న శుభ గడియల్లో ప్రతి ఒక్కరు తమ జీవనశైలిలో సానుకూల చిన్న చిన్న మార్పులు చేసుకుంటూ మనదైన శారీరక మానసిక సంపూర్ణ ఆరోగ్య సాధనకు కృషి చేయాలి. మన గురించి మనం ఆలోచించే సందర్భంగా నూతన సంవత్సర వేళల్ని వినియోగించుకోవాలి. ప్రతి చిన్న మార్పు రేపటి మన భారీ విజయానికి పునాదిగా పని చేస్తుందని గమనించాలి. 'మనలోనికి' మనం తొలగి చూడడం మరువరాదు. శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, భావోద్వేగ ప్రశాంతతల సమ్మేళనంగా సంపూర్ణ ఆరోగ్యం నిర్వచించబడింది. నేటి వేగవంతమైన డిజిటల్ నెటిజెన్ల పరుగు పరుగుల జీవన విధానంలో శ్వాస తీసుకునే సమయం లేదు, విరామమనే పదానికే అర్థం లేకుండా పోతున్నది. ఇలాంటి అంతర్జాల వలయంలో చిక్కిన మనిషి కొంత సమయం తీసుకొని తన గురించి తాను కొన్ని క్షణాలు ఆలోచించాలి, అవసరమైన స్వల్ప మార్పులతో దిన చర్యను పరిపూర్ణ ఆరోగ్య దిశగా మార్చుకోవాలి. మనస్సు–శరీర శ్రేయస్సుకు సరైన నిద్ర, కొన్ని నిమిషాల ధ్యానం/యోగా, ఒత్తిడిని తగ్గించే విరామాలు, సంతోషకరమైన కుటుంబం లాంటి క్రియలను దినచర్యలో భాగం చేసుకొని ఆచరణలో పెట్టాలి. ఒక మంచి పుస్తకాన్ని చదవడం, సుస్వర సంగీతాన్ని వినడం, మనకు నచ్చిన కాఫీ లేదా టీ తాగడం, ప్రకృతి అందాలను ఆస్వాదించడం, పూల సుగంధాలను అనుభవించడం, గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం, పూజ చేసి పైవాడికా కృతజ్ఞతలు తెలుపడం, ప్రాణ మిత్రుడితో మాట్లాడడం లాంటివి కూడా మన మనసుకు ఉపశమనాన్ని ఇచ్చి, శారీరక మానసిక వికాసానికి ఉపకరిస్తాయి. రేపటి పౌరులైన నేటి విద్యార్థినీవిద్యార్థులకు సరైన జీవనశైలి అలవర్చడంలో ఉపాధ్యాయుడు పాత్ర అమూల్యమని తెలుసుకోవాలి. విద్యార్థులు తమ గురించి తాము తెలుసు కోవడానికి తగు వేదికలను ఉపాధ్యాయుడు కల్పించాలి. విద్యార్థులు తమ అకడమిక్స్‌తో పాటు వ్యక్తిత్వ వికాసం, శారీరక మానసిక వికాసానికి దోహదపడే అంశాలను బోధించాలి. శారీరక ఆరోగ్యం, మానసిక సంతులిత సాధనకు విద్యాలయాలు వేదికలు కావాలి. మంచి అలవాట్లు, ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక విలువలకు పట్టం కట్టే విధంగా యువతకు మార్గనిర్దేశనం చేయాలి. "మొక్కై వంగనిదే మానై వంగునా" అన్న నినాదాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాల స్థాయిలోనే సన్మార్గాలను చూపి ఆచరించే విధంగా బోధనలు కొనసాగాలి. నూతన సంవత్సర గడపన నిలబడిన మనం ఈ ఏడాదిని ఒక సమోన్నత జీవనశైలిని ప్రసాదించిన సమయంగా సద్వినియోగం చేసుకోవాలి. నూతన సంవత్సర వేడుకలతో పాటు కొన్ని సానుకూల లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధనకు కృషి చేయాలి.

మన ఆరోగ్యానికి విఘాతం కలిగించే విషతుల్య అలవాట్లకు స్వస్తి పలుకుతూ, ఆరోగ్య ప్రదాతలైన మంచి అలవాట్ల తలుపులు తెరవాలి. నేటి కన్న రేపు సంపూర్ణ ఆరోగ్య సాధన దిశగా ఒక ముందడుగు పడాలి. మన జీవితంలో మనం తీసుకున్న ప్రతి చిన్న మార్పు మన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరే నిచ్చెన మెట్ల వలె ఉపకరించాలి. మన మనసు, దేహం, ఆత్మ త్రిమూర్తుల వలె మనకు పరిపూర్ణ ఆరోగ్యాలను ప్రసాదించాలి.

# విలనిజానికి ప్రతిరూపం రాజనాల

తెలుగు తెరపై విలనిజానికి కొత్త భాష్యం చెప్పిన నటులలో రాజనాల అగ్ర స్థానం లో ఉంటారు. అతి భయానకంగా కళ్ళెర్ర చేయడం... భీభత్సంగా వికట్టాట్టహాసం చేయడం... హీరోయిన్‌ని వెంటాడి వేధించడం... హీరోని క్లయిమాక్స్ వరకూ మొండిగా ఎదుర్కోవడం... విలనిజా నికి రాజనాల ప్రతిరూపంగా నిలుస్తారు. రాజనాల తెరపై కనిపిస్తే చాలు మహిళా ప్రేక్షకులు శాపనార్థాలు పెట్టేవారంటే... ఆయా పాత్రల్లో ఆయన ఎలా జీవించాడో అర్థం చేసుకోవచ్చు. పాతతరం నటుల్లో ఎంతమంది విలన్లు ఉన్నా.. విలనంటే గుర్తుకొచ్చే పేరు రాజనాల అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా 400 పై చిలుకు చిత్రాల్లో వివిధ రకాలైన పాత్రలు పోషించాడు. 100కు పైగా పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో విలన్ పాత్రలు పోషించాడు. తెలుగు సినిమా, నాటకాల్లో ఎక్కువగా నటించారు. కొన్ని తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లో కూడా నటించారు. 1966లో 'మాయా ది మెగ్నిషిమెంట్' అనే హాలీవుడ్ సినిమాలో నటించి, హాలీవుడ్‌లో నటించిన తొలి తెలుగు నటునిగా రికార్డు సృష్టించారు రాజనాల. ఎన్.టి.రామారావు, ఎం.జి.రామచంద్రన్, జయలలిత ముగ్గురు ముఖ్య మంత్రులతో నటించిన ఏకైక నటుడు. 1952లో రాజమార్గం చిత్రం ద్వారా తెరపరిచితమైన రాజనాల ... 1953లో ప్రతిజ్ఞ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో మెప్పించారు. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. 1953 నుంచి 1978 వరకు రాజనాల నట జీవితంలో స్వర్ణయుగంగా చెప్పొచ్చు. నెల్లూరులో 1925 జనవరి 3 వైకుంఠ ఏకాదశి పర్వదినాన పుట్టిన రాజనాల అసలు పేరు... రాజనాల కాళేశ్వరరావు. చిన్నా పెద్దా అంతా ఆయన్ని అభిమానంగా కాళయ్య అని పిలిచేవారు. ఇంటర్ చదువుతూనే 1948లో నెల్లూరులో స్నేహితుడు లక్ష్మీకుమార్ రెడ్డితో కలిసి నేషనల్ ఆర్ట్స్ థియేటర్ అనే నాటక సంస్థను ప్రారంభించాడు. మొదటగా నెల్లూరు టౌన్‌హాలులో ఆచార్య ఆత్రేయ 'ఎవరు దొంగ' నాటకాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ప్రభుత్వ శాఖలోని అవినీతిని బట్టబయలు చేశావంటూ రాజనాలపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఆ తరువాత 'ప్రగతి' అనే నాటకాన్ని ప్రదర్శించగా కోపగించిన కలెక్టర్ రాజనాలను సస్పెండ్ చేశారు. తరవాత మద్రాసు చేరిన రాజనాల హెచ్. ఎం. రెడ్డి తీసిన 'ప్రతిజ్ఞ' సినిమాకు విలన్‌గా ఎంపిక కాబడి, నెలకు రూ. 200/%–% జీతానికి హెచ్ఎం రెడ్డితో కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. అలా, తెనాలి రామకృష్ణ, సువర్ణ సుందరి, కుటుంబ గౌరవం, వినాయక చవితి, రాజమకుటం, శ్రీ వెంకటేశ్వర మహత్యం, సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి, ఉషా పరిణయం జగదేకవీరుని కథ, సిరిసంపదలు, గులేబకావలి కథ, చిట్టి తమ్ముడు, దక్ష యజ్ఞం...ఇలా అనేకానేక చిత్రాల్లో నటించారు. గుండమ్మ కథ, పరువు ప్రతిష్ట, నర్తన శాల, రాముడు భీముడు, దేవత, బొబ్బిలి యుద్ధం, సిఐడి, శ్రీ సింహాచల క్షేత్ర మహిమ, సత్య హరిచంద్ర, శ్రీ కృష్ణ పాండవీయం, పల్నాటి యుద్ధం, శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న, శ్రీ కృష్ణావతారం...ఇలా ఎన్నో చిత్రాలలో నటించారు. అప్పట్లో రాజనాల లేని సినిమాలు లేవంటే అతిశయోక్తి కాదు. ఎన్టీఆర్, కాంతారావు సినిమాల్లో ఆయనే విలన్. రాజనాల... 'కింగ్ ఆఫ్ విలన్స్'గా పేరు తెచ్చుకున్నారు. నాలుగున్నర దశాబ్దాలు నటుడిగా తిరుగులేని ఆధిపత్యాన్ని కనబరిచారు. అవకాశాలు అందిపుచ్చుకుని ఆకాశాలు ఈదారు. వెండితెర వైభవాన్ని సంపూర్ణంగా అనుభ వించారు. అంతలోనే... విధి వక్రించి... చెన్నైలో విలక్షణ నటుడిగా ఖ్యాతి గాంచిన రాజనాల... హైదరాబాద్ లోని అమీర్ పేట సారథి స్టూడియో వెనుక వీధిలో సింగల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లోకి సతీ సమేతుడై మారడం విధి విచిత్రం. కాదనకుండా, లేదనకుండా, దానధర్మాలు చేసిన రాజనాల చరమాంకంలో ఆర్థిక ఇబ్బందుల్లో మునిగి పోయారు. కృష్ణ హీరోగా 'తెలుగు వీర లేవరా' చిత్రం కోసం అరకు లోయలో షూటింగ్ సమయంలో రాజనాలకు కాలికి గాయం అయింది. షుగర్ కూడా తోడవడంతో ఓ కాలు తీసి వేయాల్సి వచ్చింది. జీవితంలో 'భీమాంజనేయం' పేరుతో సొంతంగా ఓ సినిమా తీయాలనే కోరిక కూడా ఆయన తీర్చుకోలేక పోయారు. రాజనాల తన చివరి రోజుల్లో ఆర్థికంగా కూడా చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది. జ్యోతిష్యం చెప్పుకుంటూ కూడా కొన్నాళ్లు ఆయన జీవించారు. 1998 మే 21న విధితో పోరాడి, విధి వంచితుడై, చరమాంకంలో కష్టాల కడలిలో పూర్తిగా మునిగి, తనువు చాలించినా... రాజనాల తాను జీవించిన పలు పాత్రల్లో ఇప్పటికీ కళాకారుడిగా జీవించే ఉన్నారు.



## ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలకు పూనుకున్న రైతులు,విద్యార్థి,ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**-పిడిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం**




**సూర్యాపేట, తెలంగాణ సేన :** సూర్యాపేట జిల్లా మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నెలకోల్పిన ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని స్థానిక రైతులు,విద్యార్థి,ప్రజా సంఘాలు ఐక్యంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ పేరుతో గత రెండు నెలలుగా పోరాడుతున్నారు.ప్రభుత్వం స్పందించకపోవడంతో నేటి నుండి రావిపహాడ్ గ్రామంలో రిలే నిరాహారదీక్షలకు పూనుకున్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా దీక్షలకు పూనుకున్న ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని పి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్ రాజశేఖర్ ఖండించారు.శాంతియుతంగా నిరసన చేపట్టిన రైతుల,విద్యార్థుల,ప్రజా సంఘాల నేతల అరెస్టు తగదు.వెంటనే పోలీసులు అరెస్టు చేసిన రైతులను మరియు మా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు మరియు సూర్యాపేట జిల్లా నాయకులు మారికంటి హరీష్, వెన్నెల తో పాటు ప్రజా సంఘాల నాయకులపై ఎలాంటి అక్రమ కేసులు నమోదు చేయకూడదు.ప్రజా వ్యతిరేక ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-కనీస పెన్షన్ 10000 రూపాయలు అందే విధంగా ఉండాలి**
**-రిటైర్డ్ కార్మికులకు వైద్య సదుపాయం అందించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం**
**– FTU రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్**




**జగద్గిరి గుట్ట, తెలంగాణ సేన :** స్థానిక తిలక్ నగర్ %×ఖీఖ% కార్యాలయంలో సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికుల సమస్యలపై ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇఎ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ పాల్గొని సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికులు 500 పెన్షన్ నుండి పదివేల పెన్షన్ వరకు తీసుకుంటున్న కార్మికులు వారి యొక్క కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారు హాస్పిటల్ ఖర్చులు ఇంటిఅద్దెలు నిత్యవసర వస్తువుల పెరుగుదల మూలంగా వారికి వచ్చే పెన్షన్ సరిపోక నానా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా సింగరేణి వైద్య సదుపాయంలో కూడా అనేక ఏకపక్ష ధోరణి వ్యవహరిస్తా ఉంది అధికారులకు 20 లక్షల వరకు వైద్య ఖర్చులకు ఇస్తా ఉంది అదేవిధంగా వారికి ఓపి ట్రీట్మెంట్ లో కూడా రిటైర్డ్ అయిన అధికారులకు ప్రాధాన్యత. ఇచ్చినట్లుగా రిటైర్డ్ అయిన కార్మికునికి ప్రాధాన్యత లేదు కార్మికుడు ఓపి ట్రీట్మెంట్ కు వెళితే గోలీలు ఇవ్వడం పంపివ్వడము జరుగుతున్నది అదేవిధంగా రిటైర్డ్ అయిన కార్మికునికి వారి కుటుంబానికి ఎనిమిది లక్షల నుండి పదిలక్షల వరకు పెంచుతామని మన రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ప్రకటించారు కానీ అది ఇప్పటివరకు అమల్లోకి రాలేదు ఎనిమిది లక్షల నుండి పది లక్షల వరకు వెంటనే అమలు చేయాలని అదేవిధంగా సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వాటర్లను రిటైర్డ్ అయిన కార్మికులకు కేటాయించాలని వారన్నారు. ఈ సమావేశంలో %×ఖీఖ% జిల్లా అధ్యక్షులు దాముక లచ్చన్న గోదావరిఖని రిటైర్డ్ అయిన కార్మికుల పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ అధ్యక్షులుగాఎల్లయ్య ఉపాధ్యక్షులు.శంకరయ్య ప్రధాన కార్యదర్శి ఎండి ఖాసిం సహాయ కార్యదర్శి రాములు కోశాధికారి సిహెచ్ ఐలయ్య కార్యవర్గ సభ్యులు. బి. రామ్ చందర్ గంధం రాజయ్య ఇల్లందుల ముత్తయ్య వి శంకర్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..



**కంటోన్మెంట్ తెలంగాణ సేన న్యూస్ 2 :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ, కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరూ సుఖసంతోషాలు భోగభాగ్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్వీట్లు పంచారు.

## బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించిన నారాయణపురం మండలం ఎమ్మార్వో క్రిష్ణ




నారాయణపురం మండల రెవిన్యూ అధికారి క్రిష్ణ గారి చేతుల మీదుగా గురువారం రోజున, బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో క్రిష్ణ మాట్లాడుతూ బాలు టీవీ కేబుల్ ఛానల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలు, ఉప్పల వెంకటేష్, కుర్మతి రమేష్, బోయ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించిన నారాయణపురం మండల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) జగన్





నారాయణపురం మండల ఎస్ఐ, జగన్ చేతుల మీదుగా గురువారం రోజున, బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ జగన్ మాట్లాడుతూ బాలు టీవీ కేబుల్ ఛానల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలు, కుర్మతి రమేష్, బోయ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ళ వలలో ప్రభుత్వ ఉద్యోగి

**యాదాద్రి, తెలంగాణ సేన న్యూస్:** సైబర్ మోసగాళ్ళ నేరాలు రోజురోజుకి పెట్రేగి పోతున్నాయి. యాదాద్రిలో సైబర్ మోసగాళ్ల వలలో ఓ ప్రభుత్వ ఉద్యోగి చిక్కుకున్నాడు. క్రెడిట్ కార్డు ఇస్తామని నమ్మించి వీడియో కాల్ లో వ్యక్తిగత డేటా మొత్తను సైబర్ నేరగాడు సేకరించాడు. క్షణాల్లో భాదితుడి అకౌంట్ లో ఉన్న రూ 1.34 లక్షలను ఆ కేటుగాడు మోసం చేశాడు. ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బాధితుడు సురేందర్ రెడ్డి మోసపోయానని తెలుసుకుని పోలీసులను ఆశ్రయించారు. 7047182015 నెంబర్ నుంచి వీడియో కాల్ ను భాదితుడు రిసీవ్ చేసుకున్నాడు. క్రెడిట్ కార్డు అప్లయ్ చేస్తానని నమ్మించి బాధితుడి అకౌంట్ లూటీ చేశాడు. గుర్తు తెలియని ఆగంతకులకు వ్యక్తిగత డేటా ఇవ్వొద్దని పోలీసులు,ప్రభుత్వం విస్తృత ప్రచారం చేస్తున్నారు .కాలర్ టోన్ ద్వారా కూడా చైతన్యం తెస్తున్న ప్రభుత్వం. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటున్న నిరక్షరాస్యులు, ప్రభుత్వ ఉద్యోగులు.

## బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించిన నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్'', చేతుల మీదుగా బాలు టీవీ కేబుల్ ఛానల్, క్యాలెండర్ ఆవిష్కరణ చేయుడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , బాలు టీవీ కేబుల్ ఛానల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలు, ఉప్పల వెంకటేష్, బుంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఐ ఏ ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెపల్లి ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు అన్నారు. బుధవారం నల్లగొండలోని బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన ఐ ఏ ఎల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిరిగిరి వెంకటరెడ్డి, గిరి లింగయ్య గౌడ్ లతో కలిసి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, నాయకులు గుర్రం వెంకటరెడ్డి, గుండె వెంకటేశ్వర్లు, అనంతుల శంకరయ్య, భువనగిరి రవి, బరిగల వెంకటేష్, భీమ అర్జున్ రెడ్డి, మిరియాల లెనిన్ బాబు, సంద యాదయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, బ్రహ్మాచారి, దుర్గాప్రసాద్, కృష్ణారెడ్డి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రజాజ్వాల క్యాలెండర్ ఆవిష్కరణ..

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రజాజ్వాల ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్ దంపతులు...**
**-ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాజ్వాల కథనాలు..**
**-ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న ప్రజాజ్వాల దినపత్రిక..**
**-ప్రజాదారణ పొందిన ప్రజాజ్వాల పత్రికకు పలువురి ప్రశంసలు..**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజాజ్వాల దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2005 నూతన సంవత్సర ( క్యాలెండర్) కాలమానాన్ని మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ప్రజాజ్వాల ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్ దంపతులు అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు,ఈవో అసిస్టెంట్ వెంకటరెడ్డి, స్థానిక విలేఖరి చంద్రం సుభాష్ గౌడ్, భక్తుల సమక్షంలో ఘనంగా ప్రజాజ్వాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు మాట్లాడుతూ.. తునికి నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజాజ్వాల దినపత్రికకు ఉండాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యలపై నిత్య నూతన కథనాలతో వెలువడుతున్న ఏకైక దినపత్రికగా ప్రజాదరణ పొందుతుందని కొనియాడారు. అనంతరం ఎడిటర్ సుగ్రీవు మాట్లాడుతూ.. సమసమాజ స్థాపనలో మీడియా రంగం కీలకపాత్ర పోసిస్తుందని భావించి, పాత్రికేయ వృత్తిలో చేరి, ప్రజా శ్రేయస్సుకోరి ప్రజాజ్వాల దినపత్రికను ప్రజల్లోకితీసుకురాడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.అక్షరాన్నే ఆయుధంగా మలుచుకొని సమాజంలో జరుగుతున్న అవినీతి – అక్రమాలను, నేరాలు– ఘోరాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ, అనతికాలంలోనే కోట్లాది తెలుగు ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ నేడు నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ను ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. ప్రజాజ్వాల దినపత్రికను ఆదరించి అభిమానిస్తున్న వారందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ పత్రికను ప్రతి నిత్యం ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు మరియు ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు దంపతులను ఆలయ పూజారులు రాజేష్, విగ్నేష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, పూజారులు సిబ్బంది రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన

**-కడ్తాల్ గ్రామంలో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**



ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నవంబర్ 2 తెలంగాణ గళం ప్రతినిధి:కడ్తాల్ మండలంలోని కడ్తాల్ గ్రామపంచాయతీలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు, మాజీ ఐపీఎస్ అధికారి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ గారు గిద్దంగుల చైర్మన్ రజిని సాయి చంద్, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్ పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు ఈ వైద్య శిబిరంలో సుమారు 652 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వగ్గు మహేష్, సురిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, కొప్పు కృష్ణ, నర్సింహ్మా, రామచంద్రయ్య, సిద్ధిగారి సురేష్, మార్చ శేఖర్, పాండు, జగదీష్, తిరుపతి, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాల్సిన బాధ్యత మాది మా ప్రభుత్వానిది

**-మేము అన్ని సమకూరుస్తాం మీరు బాగా చదువుకోవాలి**
**-ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వంట చేసే పాత్రల్ని మార్చాలి**
**-అన్ని గురుకులాలలో టీచింగ్ స్టాఫ్,హాస్టల్ స్టాఫ్,ప్రత్యేకంగా వేరువేరుగా ఉండాలి**
**-టీచింగ్ స్టాఫ్ కే హాస్టల్ నిర్వహణ బాధ్యతలు చెప్పడం వల్ల విద్యార్థులకు సరైన బోధన అందడం లేదు**
**-గురుకుల పాఠశాల సందర్శన సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**




మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గం లోని చండూరు బోడంగిపర్తి గ్రామంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలను,తరగతి గదులను,స్టోర్ రూమ్ను,వంటగదిని, బాత్రూంలను,డ్రైనేజీని క్షుణ్ణంగా పరిశీలించారు.క్లాస్ రూమ్ లో విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. విద్యార్థులు ఏ ఏ ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటున్నారు అని ఆ రా తీశారు.భోజనం లోకి ఎటువంటి కూరగాయలు వాడుతున్నారు నూనె ఏ కంపెనీ వాడుతున్నారు అనే విషయాలు క్షుణ్ణంగా పరిశీలించారు... వంటగదిలోకి వెళ్లి వండిన అన్నం, కూర,సాంబారు,పెరుగును పరిశీలించారు.పాఠశాల భవనంలో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునేలా కొన్ని మార్పులు సూచనలు చేశారు.విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేస్తున్న విషయాన్ని అధ్యాపకులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సోలార్ హీటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.5 ఐదవ తరగతి నుండి అమ్మ నాన్నలను వదిలిపెట్టి ఇంత దూరం వచ్చి చదువుకుంటున్న మీకు అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన భోజనం అందించడం మాపైన మా ప్రభుత్వం పైన ఉందని అన్నారు.తప్పకుండా రాబోయే రోజుల్లో బోడంగిపర్తి పాఠశాల లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని. మీరందరూ బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షల వెల్లువ పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ



ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు, విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహం తో, చిరునవ్వుతో ఉండాలని , మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని, మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ?మీకు? మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల ?నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలియచేసారు.

# బిజినెస్






## విమాన ప్రయాణీకులకు గుడ్‌న్యూస్

ఎయిర్ ఇండియా ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విమానం ఎక్కిన అందరికీ ఫ్రీ వైఫై అందించనుంది సంస్థ. ఇంతకీ ఈ వైఫై సౌకర్యం ఎప్పటి నుంచి అందుబాటులో ఉంది. మరి ఆ స్టోరీకి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా మరి.? విమాన ప్రయాణికులకు ఎయిర్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై దేశీయ, అంతర్జాతీయ విమానాల్లో వైఫై సేవలు ప్రవేశపెడుతున్నట్టు తెలిపింది. ఫలితంగా విమానాల్లో ఈ సేవలు అందిస్తున్న మొదటి విమానయాన సంస్థగా ఎయిర్ ఇండియా రికార్డులకు ఎక్కనుంది. వైఫై సేవలు అందుబాటులోకి వస్తే ఇక బడలిక లేకుండానే, సమయం తెలియకుండానే ప్రయాణాన్ని ఆస్వాదించే అవకాశం దక్కుతుంది. అయితే, ఈ సర్వీసులు శాటిలైట్ కనెక్టివిటీ, బ్యాండ్‌విడ్త్, విమానం ప్రయాణించే మార్గం, ప్రభుత్వ ఆంక్షలకు అనుగుణంగా ఉంటాయని ఎయిర్ ఇండియా తెలిపింది. విమానంలో అందుబాటులోకి వచ్చే వైఫై సేవలతో ల్యాప్‌టాప్స్, ట్యాబ్‌లెట్స్, స్మార్ట్‌ఫోన్స్‌ను ఉపయోగించుకోవచ్చు. 10 వేల అడుగుల ఎత్తున కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఎయిర్‌బస్ ఏ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ 787-9 వంటి న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వెళ్లే విమానాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెస్తారు. ఆ తర్వాత దశలవారీగా దేశీయ విమానాల్లో వైఫై సేవలు ప్రారంభిస్తారు.

## అదానీకి స్టాలిన్ సర్కార్ భారీ షాక్
## స్మార్ట్ మీటర్ల టెండర్లు రద్దు



నరేంద్ర మోడీ ప్రభుత్వ అండతో ప్రపంచ అపర కుబేరుల్లో ఒకడిగా ఎదిగిన గౌతం అదానీ ముడుపుల భాగోతం నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం ఆయనకు ఊహించని షాక్ ఇచ్చింది. అదానీ విద్యుత్ ప్రాజెక్టులు అవినీతికి నెలవుగా మారడంతో ఇప్పటికే ఖరారైన ఆ కంపెనీ స్మార్ట్ మీటర్ల టెండర్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అదానీ గ్రూపునకు చెందిన అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ (ఎఇఎస్‌ఎల్) కోట్ చేసిన ధర చాలా ఎక్కువని, ఆ ధర ఆమోదయోగ్యం కాదంటూ వాటిని రద్దు చేయాలని తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (టాన్‌జెడ్ కో) కోరింది. దీంతో ఆ టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి మరోమారు టెండర్లు ఆహ్వానిస్తామని తెలిపింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు, విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీపై 2024 మార్చిలో అమెరికాలో రూ.2,300 కోట్ల అవినీతి ఆరోపణలు వచ్చినా కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు దీనిపై ఎలాంటి విచారణ జరిపించలేదు. జెపిసి విచారణకు ప్రతిపక్షాలు పట్టుబట్టినా ఫలితం లేకపోయింది. భారత్‌లో ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో అనుకూలంగా వ్యవహరించేలా అదానీ గ్రూప్ లేదా గౌతం అదానీ సహా కొందరు వ్యక్తులు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలపై న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ జనరల్ ఆఫీస్, జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఫ్రాడ్ యూనిట్ విచారణ ప్రారంభించింది. చెన్నైసహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టుతో పాటు ఎనిమిది జిల్లాల్లో ప్యాకేజీ-1లో భాగంగా 82 లక్షల స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు టెండర్లు పిలిచింది. సెంటర్ ఫండెడ్ రివామ్ప్‌డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డిఎస్‌ఎస్) పథకం కింద స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలనుకుంది. ఇందుకోసం 2023 ఆగస్టులో టెండర్లు ఆహ్వానించగా.. ఎఇఎస్‌ఎల్ తక్కువ ధరతో టెండరు వేసింది. అదానీ కంపెనీకి ఈ టెండర్ దక్కింది. అయినప్పటికీ ఆ ఆఫర్ ధర ఎక్కువేనని.. ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుందని స్టాలిన్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ టెండర్‌ను రద్దు చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కొత్త ఏడాది రెండో రోజే
## షాకిచ్చిన బంగారం ధర



ప్రతిరోజు బంగారం, వెండి ధరలు తగ్గుతుంటాయి. ఓసారి తగ్గితే, మరోసారి పెరుగుతుంటాయి. అయితే, కొత్త ఏడాది బంగారం ధరలు షాక్ ఇస్తున్నాయి. వెండి ధర మాత్రం తగ్గింది. దేశంలో నేడు అంటే గురువారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. 2024 సంవత్సరం ముగిసింది. 2025లో గోల్డ్ రేట్స్ వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. కొత్త ఏడాది తొలి రోజు తగ్గిన బంగారం ధర, రెండో రోజు మాత్రం షాకిచ్చింది. ఇక వెండి ధర మాత్రం తగ్గడం విశేషం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో.. 22 క్యారెట్స్ 10 గ్రాముల బంగారం ధర రూ.71,510లుగా నమోదైంది. ఇక 24 క్యారెట్స్ 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 78,010కి తగ్గింది. వెండి ధర కూడా 90,400లుగా నమోదైంది. మరి దేశంలోని పలు నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..!

## భారీగా జీఎస్టీ వసూళ్లు..
### గత ఏడాది కంటే ఎక్కువే..




2024 డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు భారీగా వచ్చాయి. రూ.22,490 కోట్ల రీఫండ్‌లను తీసివేసిన తర్వాత, నికర జీఎస్‌టీ వసూళ్లు రూ.1.54 లక్షల కోట్లు. అక్టోబరు, నవంబర్‌లలో జీఎస్టీ వసూళ్లు రూ.1.8 లక్షల కోట్లకు పైగా ఉన్నాయి. జిడిపి మరింత పెరిగే అవకాశం ఉన్నందున, నెలవారీ జిఎస్‌టి వసూళ్లు కూడా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.1,76,857 కోట్లు వచ్చింది. డిసెంబర్ నెలతో పోలిస్తే జనవరి 1, 2023న అధికారికంగా విడుదల చేసిన డేటా ప్రకారం, పన్ను వసూలు శాతం రూ. 7.3 శాతం పెరిగింది. మొత్తం రూ.1,76,857 కోట్ల జీఎస్టీ వసూళ్లలో జీఎస్టీలో కేంద్ర వాటా రూ.32,836 కోట్లు. రాష్ట్ర జీఎస్టీ రూ.40,499 కోట్లు. ఐజీఎస్టీ రూ.47,783 కోట్లు, సెస్ రూ.11,471 కోట్లు. డిసెంబర్‌లో రీఫండ్‌ల సంఖ్య పెరిగింది. నివేదిక ప్రకారం, రూ.22,490 కోట్ల రీఫండ్ ఉంది. గతేడాది కంటే 31% రిఫండ్ ఉండగా, దీన్ని తీసివేస్తే మిగిలిన నికర జీఎస్టీ రూ.1.54 లక్షల కోట్లు. డిసెంబర్ 2023 కంటే 3.3% ఎక్కువ నికర జీఎస్టీ వచ్చింది. డిసెంబర్ 2024 నెలలో అంతర్గత లావాదేవీల ద్వారా సేకరించిన GST రూ. 1.32 లక్షల కోట్లు. గత ఏడాది కంటే ఇందులో 8.4 శాతం పెరిగింది. ఇంకా దిగుమతులపై పన్ను రూ.44,268 కోట్లు. డిసెంబర్‌కు ముందు నెలలో అంటే నవంబర్‌లో 1.82 లక్షల కోట్ల జీఎస్టీ వచ్చింది. గత త్రైమాసికంలో జిడిపి రేటు తక్కువగా ఉండటం ఆర్థిక కార్యకలాపాలు మందగించాయనడానికి సంకేతం. దీని ప్రకారం జీఎస్టీ వసూళ్లు కూడా తక్కువే. ఈ త్రైమాసికంలో జిడిపి మరింత పెరిగే అవకాశం ఉన్నందున, నెలవారీ జిఎస్‌టి వసూళ్లు కూడా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## వాట్సప్ పే యుపిఐ పరిమితిని ఎత్తివేసిన కేంద్ర ప్రభుత్వం




కొందరికే పరిమితమైన వాట్సప్ పే సేవలు వాట్సప్ వినియోగదారులందరికి విస్తరించవచ్చని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్పీసిఐ) ప్రకటించింది. ఎన్పీసిఐ థర్డ్-పార్టీ యాప్ ప్రొవైడర్ వాట్సప్ పే కోసం యుపిఐ వినియోగదారులను ఆన్‌బోర్డింగ్ చేసే పరిమితిని తక్షణమే ఎత్తివేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. దీంతో భారతదేశంలోని వాట్సప్ వినియోగదారులందరికి యుపిఐ సేవలను విస్తరించవచ్చని తెలిపింది. గతంలో, ఎన్పీసిఐ దాని యుపిఐ యూజర్ బేస్‌ను దశలవారీగా విస్తరించడానికి వాట్సప్ పేని అనుమతించింది. 100 మిలియన్ల వినియోగదారుల పరిమితిని ఎన్పీసిఐ ఎత్తివేసింది. భారతదేశంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ఫ్రేమ్‌వర్క్‌ను ఎన్పీసిఐ నియంత్రిస్తుంది.

## UPI లావాదేవీల రికార్డ్
### 2024లో 46 శాతం వృద్ధి




దేశంలో డిజిటల్ చెల్లింపులు నూతన రికార్డ్‌లను సృష్టిస్తున్నాయి. 2024 నవంబర్‌తో పోల్చితే డిసెంబర్‌లో 8 శాతం పెరిగి 1673 కోట్ల లావాదేవీలకు చేరాయి. 2016 ఏప్రిల్‌లో యుపిఐ లావాదేవీలు ప్రారంభమైనప్పటి నుంచి గడిచిన నెలల లావాదేవీలు అత్యధికం కావడం విశేషమని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) బుధవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. 2024 నవంబర్‌లో రూ.21.55 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరగ్గా.. డిసెంబర్‌లో 8 శాతం పెరిగి రూ.23.25 లక్షల కోట్లకు ఎగిశాయి.

2023తో పోలిస్తే 2024లో లావాదేవీలు 46 శాతం పెరుగుదల ఉంది. 2023లో 11800 కోట్ల లావాదేవీలు జరిగితే 2024 డిసెంబర్‌లో 17200 కోట్లకు చేరాయి. 2023లో రూ.183 లక్షల కోట్లకు చేరుకున్న యుపిఐ చెల్లింపులు.. 2024లో రూ.247 లక్షల కోట్లకు ఎగిశాయి.

గతేడాది పర్సన్ టూ మర్చంట్ లావాదేవీలు జరగడం వల్లే లావాదేవీల సంఖ్య పెరిగింది. నవంబర్ నెల లావాదేవీలతో పోలిస్తే డిసెంబర్ నెలలో 510 మిలియన్ల నుంచి 540 మిలియన్ల లావాదేవీలు పెరిగాయి. నవంబర్‌లో ప్రతీ రోజూ సగటున రూ.71,840 కోట్ల యుపిఐ చెల్లింపులు జరగ్గా.. డిసెంబర్‌లో ఈ సగటు రూ.74,990 కోట్లకు చేరుకుంది. 2023 డిసెంబర్ నెలతో పోలిస్తే 2024 డిసెంబర్‌లో లావాదేవీల్లో 39 శాతం పెరగ్గా.. లావాదేవీల పరంగా 28 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. మరోవైపు 2024 నవంబర్ నెలలో 35.9 కోట్ల ఫాస్టాగ్ లావాదేవీలు జరిగితే డిసెంబర్ నెలలో 38.2 కోట్ల లావాదేవీలు జరిగాయి.

## ఫ్లిప్‌కార్ట్‌లో బంపర్ ఆఫర్లు..
### ఈ స్మార్ట్ ఫోన్‌లపై భారీ తగ్గింపు..!



ఫ్లిప్‌కార్ట్ 2024 ముగియడంతో కొత్త ఏడాదిలో సెల్ ప్రారంభించింది. బిగ్‌బచ్చన్‌సేల్‌లో తక్కువ ధరకే స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేయవచ్చు. ఈ సేల్ జనవరి 5 వరకు కొనసాగనుంది. ఇందులో ఐఫోన్‌ల నుండి శామ్‌సంగ్ వరకు ప్రతిదానిపై గొప్ప డీల్‌లను అందిస్తుంది. ఈ ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో ఏ స్మార్ట్‌ఫోన్‌లు ఇంత తక్కువ ధరలకు లభిస్తున్నాయో చూద్దాం. Flipkart, Amazon వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి ఎంతో మంది వివిధ ప్రోడక్ట్‌లను ఆర్డర్ చేస్తుంటారు. ఫ్లిప్‌కార్ట్‌లను ప్రజలు ఎక్కువగా ఉపయోగించే ప్లాట్‌ఫారమ్. ఫ్లిప్‌కార్ట్ ప్రజలకు హోమ్ షాపింగ్ ఉత్పత్తులను అందించడమే కాకుండా వివిధ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. ఆ విధంగా సంవత్సరాంతపు సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్ ఐఫోన్‌ల నుండి చాలా తక్కువ ధరల వరకు అనేక రకాల స్మార్ట్‌ఫోన్‌లను అందిస్తుంది. ఈ సందర్భంలో, ఈ ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో ఏ స్మార్ట్‌ఫోన్‌లు ఇంత తక్కువ ధరలకు లభిస్తున్నాయో చూద్దాం. ఫ్లిప్‌కార్ట్ 2024 ముగియడంతో కొత్త ఏడాదిలో సెల్ ప్రారంభించింది. బిగ్‌బచ్చన్‌సేల్‌లో తక్కువ ధరకే స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేయవచ్చు. ఈ సేల్ జనవరి 5 వరకు కొనసాగనుంది. ఇందులో ఐఫోన్‌ల నుండి శామ్‌సంగ్ వరకు ప్రతిదానిపై గొప్ప డీల్‌లను అందిస్తుంది.

# చక్కని ఆరోగ్యం


## యవ్వనంగా కనబడాలంటే చాక్లెట్ ఫేస్ మాస్క్ ట్రై చేయండి



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చర్మసౌందర్యాన్ని సంరక్షించే అద్భుతమైన లక్షణం చాక్లెట్ అనే లక్షరియస్ స్కిన్ కేర్ ఇంగ్రిడియెంట్ సొంతం. ఫ్లేవనాల్స్ తో పాటు ఫ్రీ రాడికల్స్ ని ఎదుర్కొనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ అనేవి చాక్లెట్ లో పుష్కలంగా లభిస్తాయి. అందువల్ల, చర్మం దెబ్బతినకుండా చర్మాన్ని సంరక్షించే సామర్థ్యం చాక్లెట్ కు కలదు.ఫ్రీ రాడికల్స్ అనేవి చర్మానికి అత్యంత హానికరం. చర్మంలోని కొలాజెన్ స్థాయిలను విచ్ఛిన్నం చేసి తద్వారా చర్మంపై ఏజింగ్ సైన్స్ కు దారితీస్తాయి.ఇక్కడే, చాక్లెట్ యొక్క అవసరం ఏర్పడుతుంది. చర్మానికి హానీ కలిగించే ఫ్రీ రాడికల్స్ ని ఎదుర్కొని చర్మాన్ని సంరక్షించే గుణం చాక్లెట్ లో కలదు.యవ్వనవంతమైన చర్మాన్ని పొందటం కోసం మీరు ఈ ప్రత్యేకమైన పదార్థాన్ని అనేకరకాలుగా వాడుకోవచ్చు. ఈరోజు, బోల్డ్ స్కైలో, ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోగలిగే వివిధ రకాల చాక్లెట్ ఫేస్ మాస్క్ ల గురించి వివరించాము.ఈ అద్భుతమైన ఆఎజ మాస్క్ల ద్వారా ప్రీమెచ్యూర్ ఏజింగ్ సైన్స్ ను నిర్మూలించవచ్చు. తద్వారా, కాంతివంతమైన యూత్ ఫుల్ గ్లో తో మెరిసిపోవచ్చు. ఈ మాస్క్ల ని ప్రయత్నించి అద్భుతమైన ఫలితాలను పొందండి.ఈ ఫేస్ మాస్క్ల గురించి ఇక్కడ తెలుసుకోండి:గమనిక: ఈ మాస్క్ల ను ప్రయత్నించే ముందు మీ చర్మంపై ప్యాచ్ టెస్ట్ ను నిర్వహించడం తప్పనిసరి. 1. చాక్లెట్ + ఎగ్ వైట్ఒక బౌల్ లో రెండు టీస్పూన్ల చాక్లెట్ ద్రవాన్ని తీసుకోండి. చాక్లెట్ ని మెల్ట్ చేస్తే చాక్లెట్ ద్రవం తయారవుతుంది. అందులో, ఒక ఎగ్ వైట్ ను జోడించండి.దాదాపు పది నుంచి పదిహేను నిమిషాల వరకు ఈ మాస్క్ ని మీ ముఖంపై ఉంచుకోండి. ఆ తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి. 2. చాక్లెట్ + ఆలివ్ ఆయిల్ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ ను ఒక టీస్పూన్ చాక్లెట్ ద్రవంతో బాగా కలపండి.ఈ మిశ్రమాన్ని ఫేస్ మాస్క్ లా అప్లై చేసి పది నిమిషాల వరకు అలాగే ఉంచండి.ఆ తరువాత గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఈ చాక్లెట్ మాస్క్ ని నెలలో రెండుసార్లు వాడటం ద్వారా చర్మాన్ని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ నుంచి విముక్తి పొందవచ్చు. 3. చాక్లెట్ + రోజ్ వాటర్కేవలం ఒక టీస్పూన్ చాక్లెట్ ద్రవానికి ఒక టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ ని జతచేయండి.ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై సున్నితంగా అప్లై చేయండి. ఈ ఫేస్ మాస్క్ ని పదిహేను నిమిషాల వరకు అలాగే ఉంచండి.ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఈ మాస్క్ ని ప్రతి వారం అప్లై చేసుకోవడం ద్వారా యవ్వనవంతమైన చర్మాన్ని సొంతం చేసుకోండి. 4. చాక్లెట్ + ఆల్మండ్ ఆయిల్మూడు టీస్పూన్ల ఆల్మండ్ ఆయిల్ ని ఒక టీస్పూన్ చాక్లెట్ ద్రవంతో బాగా కలపండి.ఈ మిశ్రమాన్ని మాస్క్ లా మీ ముఖంపై అప్లై చేయండి.మీ చర్మంపై ఈ మాస్క్ ని పదిహేను నుంచి ఇరవై నిమిషాల పాటు ఉంచండి. ఆ తరువాత తేలికపాటి క్లీన్సర్ మరియు గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.నెలలో రెండుసార్లు ఈ మాస్క్ తో మీ చర్మాన్ని గారాబం చేయడంతో చర్మంపైనున్న ముడతలు అలాగే ఫైన్ లైన్స్ కనుమరుగవుతాయి. 5. చాక్లెట్ + బనానాబాగా పండిన అరటిపండుని గుజ్జులా చేసుకుని అందులో రెండు టీస్పూన్ల చాక్లెట్ ద్రవాన్ని కలపండి.ఇలా తయారయిన మిశ్రమాన్ని మీ ముఖంపై పలుచని పొరలా అప్లై చేసి పది నుంచి పదిహేను నిమిషాల వరకు ఉంచండి.ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో పాటు తేలికపాటి క్లీన్సర్ తో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఈ పద్ధతిని రెండువారాలు ఒకసారి పాటించడం ద్వారా కోమలమైన, కాంతివంతమైన చర్మాన్ని పొందవచ్చు. 6. చాక్లెట్ మిల్క్ + రోజ్ ఎస్సెన్షియల్ ఆయిల్ఒక గ్లాస్ బవుల్ ని తీసుకుని అందులో చాక్లెట్ ద్రవాన్ని పోసి దానికి రెండు నుంచి మూడు టీస్పూన్ల పచ్చి పాలను అలాగే మూడు చుక్కల రోజ్ ఎసెన్షియల్ ఆయిల్ ను కలపండి.ఈ పదార్థాలని బాగా కలిపండి. ఇలా తయారైన మిశ్రమాన్ని ఫేస్ మాస్క్ లా అప్లై చేసుకోండి.ఈ మిశ్రమాన్ని కనీసం పది నిమిషాల పాటు మీ చర్మంపై ఉండనివ్వండి. ఆ తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి.నెలకోసారి ఈ ఫేస్ ప్యాక్ ని అప్లై చేయడం ద్వారా మొటిమల వంటి చర్మ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. 7. చాక్లెట్ + తేనెఒక టీస్పూన్ చాక్లెట్ ను రెండు టీస్పూన్ల తేనెతో బాగా కలపండి.ఇలా తయారైన మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసుకుని పది నుంచి పదిహేను నిమిషాల వరకు అలాగే ఉంచండి.ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఈ చాక్లెట్ మాస్క్ ని అప్లై చేయడం ద్వారా చర్మానికి తగినంత తేమ అందుతుంది. 8. చాక్లెట్ + విటమిన్ ఐ ఆయిల్విటమిన్ ఈ క్యాప్సూల్ నుంచి ఆయిల్ ను ఎక్స్ట్రాక్ట్ చేసుకోండి. ఇప్పుడు, ఇందులో ఒక టీస్పూన్ చాక్లెట్ ద్రవాన్ని కలపండి.ఈ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్ లా అప్లై చేసుకోండి.ఈ ఫేస్ ప్యాక్ ని పదినిమిషాల వరకు కడపవద్దు. పదినిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఈ అద్భుతమైన ఫేస్ మాస్క్ ని వాడి మొటిమలు, మచ్చల వంటి సమస్యలకు చెక్ పెట్టి యవ్వనవంతమైన చర్మాన్ని సులభంగా పొందండి.

## ఈ చలికాలం చెవి ఇన్ఫెక్షన్లను నియంత్రించడానికి 8 అద్భుతమైన పద్ధతులు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వెచ్చని కాఫీ సమయాలకి శీతాకాలం అందంగా కన్పించవచ్చు కానీ అదొక్కటే కాదు. వణికించే చలితోపాటు, శీతాకాలం అనేక ఇన్ఫెక్షన్లు, రోగాలను కూడా వెంటబెట్టుకు వస్తుంది. సరైన సమయంలో వాటికి సంరక్షణ తీసుకోకపోతే, అవి తీవ్రమైన ఆరోగ్య సమస్యలుగా మారే అవకాశం ఉంది.మొదటగా, చలికాలంలో చెవి ఇన్ఫెక్షన్లు ఎందుకు పెరుగుతాయో తెలుసుకుందాం.ఇది ముఖ్యంగా చెవుల్లో సున్నితత్వం ఎక్కువగా ఉండి, చలికి, చలిగాలి తగిలినప్పుడు మరింతగా పెరుగుతుంది. అది చికాకును పెంచి, లోపల పేరుకునే తేమ లేదా బ్యాక్టీరియా తీవ్ర నొప్పి స్థితిని కలుగచేస్తుంది. దీన్ని ఓటిటిస్ మీడియా (మధ్యచెవిలో వాచే వ్యాధి) అంటారు.అయితే ఏమవుతుందంటే, ఇన్ఫెక్షన్ సోకిన పదార్థం యూస్టాషియన్ ట్యూబ్ కు అడ్డం పడి, కర్ణభేరి వెనకాల పెరగటం ప్రారంభిస్తుంది. ఇది చాలా నొప్పి మరియు ఇన్ఫెక్షన్ పెరిగేలా చేస్తుందని యశ్వంతపూర్ కి చెందిన కొలంబియా ఏషియా రిఫరల్ హాస్పిటల్ కి చెందిన డా. శ్రీనివాస మూర్తి అభిప్రాయపడ్డారు.సరైన సమయంలో సంరక్షణ తీసుకోకపోతే చెవుడుకి కూడా దారితీయవచ్చు. అందరికన్నా పిల్లల్లో ఇది తీవ్రప్రభావం చూపిస్తుంది ఎందుకంటే పెద్దవారిలో కన్నా వారి యూస్టాషియన్ ట్యూబ్ చిన్నగా, అడ్డంగా ఉంటుంది.తీవ్ర చెవినొప్పి, వినికిడి సమస్యలు, చెవుల్లోంచి చీము లేదా రక్తం కారడం, చెవుల్లో గింగురుమంటూ శబ్దాలు, జ్వరం, ఆకలి తగ్గిపోవటం వంటివి పెద్ద చెవి సంబంధ ఇన్ఫెక్షన్ల లక్షణాలు. ఇవి ముఖ్యంగా శీతాకాలాల్లో వస్తాయి. చలికాలాల్లో చెవి ఇన్ఫెక్షన్లను నివారించుకోవడానికి ఇక్కడ కొన్ని పద్ధతులు వివరించాం. చదవండి. 1.చెవులను వెచ్చగా మరియు పొడిగా ఉంచుకోండిబయటకి వెళ్ళినపుడు ముఖ్యంగా మీ చెవులను మూసి ఉంచుకోవాలని గుర్తుంచుకోండి. వణికించే చలిగాలుల మధ్య మీ చెవులలో చేరే తేమ మరియు బ్యాక్టీరియా వల్ల చికాకు, నొప్పి కలగవచ్చు, అందుకని చెవులను ఎప్పుడూ వెచ్చగా, పొడిగా ఉంచుకోండి. 2.పొగ తాగకండిపొగతాగడం ఆరోగ్యానికి హానికరం. అది కూడా ముఖ్యంగా చలికాలంలో మరింత ఎక్కువ. పొగతాగడం వలన యూస్టాషియన్ ట్యూబులో వాపు వచ్చి వినికిడి సమస్య తలెత్తవచ్చు. సరైన సమయంలో గుర్తించకపోతే, శాశ్వతంగా చెవుడు రావచ్చు కూడా. 3.ఆరోగ్యకరమైన ఆహారంమంచి ఆరోగ్యకర ఆహారం చాలా ముఖ్యం, అది కూడా చలికాలం వస్తున్నప్పుడు. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచి , మీ శరీరంపై అనేక ఇన్ఫెక్షన్ల దాడిని నియంత్రిస్తుంది. ఆరోగ్యకర ఆహారం రక్తప్రసరణను స్థిరంగా ఉంచి మిమ్మల్ని ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంచుతుంది. 4. క్రమంగా వ్యాయామంఆరోగ్యకర ఆహారంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం తప్పనిసరి, ప్రత్యేకంగా చలికాలంలో మరింత ముఖ్యం. ఇది మంచి రక్తప్రసరణతో పాటు ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యాయామం అంటే జిమ్ కి వెళ్ళటం మాత్రమే కాదు,



నడక, జాగింగ్, సైక్లింగ్ వంటివి రోజుకి కనీసం 30 నిమిషాల పాటు అయినా చేస్తే మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. 5.వ్యక్తిగత శుభ్రతమీరు ఆరోగ్యంగా ఉండి ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి. తినేముందు మీ చేతులు కడుక్కోవటం వలన జలుబు, అలర్జీలకి దూరంగా ఉండవచ్చు. జలుబు, అలర్జీల వలన ద్రవాలు చెవిలో పేరుకుపోయి, చెవి ఇన్ఫెక్షన్లకి దారితీస్తుంది. ఇది చెవినొప్పి కలుగచేసి చెవి సరిగా వినపడదు. 6.మంచి నిద్రఆరోగ్యకరమైన ఆహారమేకాక, మంచి నిద్ర కూడా మీ రోగనిరోధక శక్తిని బలంగా మార్చి, ఇన్ఫెక్షన్లను నియంత్రిస్తుంది. చెవి ఇన్ఫెక్షన్లు, చికాకు రాకుండా ఉండాలంటే జలుబు, దగ్గు, అలర్జీలు, ఫ్లూ జ్వరాలను దూరంగా ఉంచుకోవటం చాలా ముఖ్యం. 7.ఒంట్లో బాలేని వారి చుట్టూ ఉండకండి.ఫ్లూ అంటుకునే జ్వరం. అందుకని జలుబు, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారి చుట్టూ ఉండకండి. ఎందుకంటే మీకు ఫ్లూ అంటుకుంటే, చెవి ఇన్ఫెక్షన్ కి కూడా దారి తీయవచ్చు. 8.వైద్యుని సంప్రదించండిచెవిలో చికాకు, నొప్పి చాలా సమయం వరకు ఉండి తగ్గకపోతే, వైద్యుని సంప్రదించి అవసరమైన మందులు తీసుకోవటం మంచిది. అది అలా పట్టించుకోకుండా వదిలేస్తే మరింత తీవ్రమైన చెవి సమస్యలకి దారితీసి, చెముడు రావచ్చు.

## మీ పిడికిలి బిగించే విధానం మీ వ్యక్తిత్వం గురించి ఎన్నో విషయాలను తెలియజేస్తుంది

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మీ యొక్క స్వభావాన్ని అధీనంలో ఉంచుకోవడం దగ్గర నుండి మీ యొక్క సాధారణ వైఖరిని బయట ప్రపంచానికి తెలియజేయడం వరకు ఇలా ఎన్నో విషయాలను మీ పిడికిలి బిగించే విధానం ద్వారా తెలుసుకోవచ్చు.వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని విశ్లేషించడానికి అతి సులభమైన మార్గం గురించి ఇప్పుడు మనం తెలుసుకోబోతున్నాం. వ్యక్తులు వారి యొక్క మణికట్టుకి ముడుచుకునే విధానం ద్వారా వారి గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.ఇప్పుడు మనం పైన చెప్పబడిన విషయాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోబోతున్నాం. మీరు మీ పిడికిలిని ఎలా బిగిస్తారో తెలుసుకొని మీ యొక్క వ్యక్తిత్వాన్ని కూడా తెలుసుకోండి.మీరు గనుక టైప్ ఎం అయితే :మీరు గనుక మీ పిడికిలిని ఇలా బిగిస్తే, మీరు చాలా మంచి మనస్సు ఉన్నవారని, సున్నితమైన మనస్సు కలవారని అర్థం. జాలిగుణం కలవారని మరియు బుద్ధిపూర్వకంగా ఆలోచించగల శక్తి మీలో ఉందని తెలియజేస్తుంది. అందరిలో కంటే మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే గుణం ఏమిటంటే, మీరు భావోద్వేగాలను అద్భుతంగా అర్థం చేసుకోగలరు. చాకచక్యంగా వ్యవహరిస్తారు. పనులన్నింటిని సరైన రీతిలో చక్కదిద్దుకుంటారు మరియు ఎప్పటికప్పుడు సృజనాత్మకంగా ఆలోచించడానికి ఎల్లప్పుడూ పరితపిస్తుంటారు. మరోవైపు మిమ్మల్ని ఎక్కువగా వెంటాడే విషయాలపై కొద్దిగా అసహనం ప్రదర్శిస్తుంటారు.మీరు గనుక మీ యొక్క పిడికిలిని ఇలా గనుక బిగిస్తుంటే, మీ మాటలకంటే కూడా మీ యొక్క పనితనం, నైపుణ్యం, ఆకర్షణ మరియు తేజస్సు మీ గురించి బయట ప్రపంచానికి తెలియజేస్తాయి. మీ యొక్క బొటని వేలు ఎలా అయితే మీ యొక్క మిగతా నాలుగు వేళ్ళను కప్పి ఉంచడానికి సాధ్యమైనంత మేర విస్తరిస్తుందో, అలానే మీరు కూడా మీకు తెలియకుండానే మీ యొక్క భావద్వేగాలను అస్సలు దాచుకోలేరు, అనుచుకోలేరు. మీరు చేసే పనుల పట్ల విపరీతమైన దృష్టిని కేంద్రీకరించి వాటిని ఎలా పూర్తిచేయాలి అనే విషయమై వ్యూహాలను రచిస్తూ, అనుకున్న సమయానికి ఎట్టి పరిస్థితులలో అయినా సరే పనిని పూర్తి చేయాలి అనే ఉద్దేశ్యంతో విపరీతమైన దృష్టిని కేంద్రీకరిస్తారు.మరో వైపు మీకు ప్రతికూలంగా పరిగణించే అంశం ఏమిటంటే, ఎదుటి వ్యక్తులు మిమ్మల్ని తప్పుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉంది. కానీ, మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే, అది వాళ్ళ యొక్క సమస్య అది మీ సమస్య కాదు.మీరు గనుక టైప్ ఎఅ అయితే :మీరు మీ యొక్క లోపలి భావాలను బయటి ప్రపంచంతో పంచుకోవడానికి అస్సలు ఇష్టపడరు. మీరు మీ యొక్క సాంగత్యాన్ని ఎక్కువగా కోరుకుంటారు. ప్రతికూల వైఖరి ఉన్న వ్యక్తులను మీరు అస్సలు సంభాలించలేరు మరియు నిజాయితీ మరియు ముక్కుసూటిగా వ్యవహరించే వారి పట్ల మీరు కొద్దిగా ఆకర్షితులవుతారు.మరో వైపు మిమ్మల్ని శాంతిప చేసే విషయం ఒక్కటే ఉంది. మీరు మీతోనే వ్యక్తిగతంగా సమయం గడుపుతున్నప్పుడు ఆ సమయంలో మీరు ఎంతో శాంతిని పొందుతారు. ఇది మీ అంతట మీరు అలవరుచుకున్నదే.కాబట్టి మీరు మీ పిడికిలిని ఎలా బిగిస్తున్నారు? మీ యొక్క భావాలు మరియు అనుభవాలతో పాటు ఆసక్తికరమైన విషయాలను మరియు మీ వ్యక్తిత్వానికి పరీక్షించే అనేక ఆసక్తికరమైన వార్తల గురించి మా వెబ్ సైట్ ని తరచూ వీక్షించండి మరియు క్రింద కామెంట్ బాక్స్ లో మీ అభిప్రాయాలను చెప్పడం మాత్రం మరిచిపోకండి.

## తన బేబీ పుట్టే సమయం దగ్గరపడిందని ఈ తల్లికి తెలియనేలేదు!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): అల్లరి పాప సుచికి అదితి మరియు సూర్య రాజ్ తల్లిదండ్రులు, అది కూడా చాలా సంతోషమైన కుటుంబానికి చెందినవారు. సుచి ప్రపంచంలోకి చాలా వేగంగా, తన తల్లికి పురిటినొప్పులు మొదలయ్యాయని కూడా వెంటనే తెలుసుకోలేనంత వేగంగా వచ్చేసింది.అదితికి సులువైన ప్రెగ్నెన్సీయే గడిచిందని చెప్పాలు. ఆమె తను గర్భవతని 3,4 నెలలు నిండేవరకు అసలు తెలుసుకోలేకపోయింది కూడా. ఇది ఎందుకంటే ఆమె పాలిసిస్టిక్ ఒవేరియన్ సింద్రోం (లేదా పిసిఓఎస్) మరియు దానివల్ల అసాధారణ నెలసరితో బాధపడుతూ ఉండేది.పొద్దునే వచ్చే వికారాన్ని ఆమె పెద్దగా పట్టించుకోలేదు. నిజానికి,



ఆమె చెప్తున్నదాని ప్రకారం మొత్తం కడుపుతో ఉన్న అన్ని నెలల్లో కేవలం ఐదుసార్లు మాత్రమే వాంతి చేసుకుందిట.అందరికన్నా సులభమైన గర్భసమయం గడపటంతో ఆమె తన గర్భం గురించి ఎప్పుడూ విశ్రాంతిగా, ప్రశాంతంగానే ఉంది. వైద్యులు ఆమె రెగ్యులర్ చెకప్ సమయంలో బిడ్డ చాలా ఆరోగ్యంగా ఉందని చెప్పేవారు. మరింకేం కావాలి తనకి!ఆమె డెలివరీ రోజు ఆగస్టు 20, ఇంకా రెండు వారాలు ఉండి. ఆగస్టు 2 న ఆమె మధ్యాహ్నా భోజనం తిన్న వెంటనే తనకే ఏదో మార్పు అన్పించింది. తన కడుపు పట్టేసి,విడుదల అయి కొద్ది నిమిషాల తర్వాత మళ్ళీ అలానే జరగటం గమనించింది. ఆశ్చర్యపోయిన ఆమె అలా ఎన్నిసార్లు జరిగిందో లెక్కపెట్టి , అవి ఒకే విధంగా రావట్లేదని, 10 నుంచి 20 నిమిషాల తేడాతో వస్తున్నాయని గ్రహించింది.ఆమె భర్త సూర్య రాజ్ ఆఫీసులో ఉన్నారు. వెంటనే అతనికి ఫోన్ చేసి ఇంటికి రమ్మని, తనని ఆస్పత్రికి తీసుకెళ్లమని కోరింది. దగ్గర్లోనే పనిచేస్తున్న సూర్య పదినిమిషాల్లో వచ్చేసారు.

వెంటనే వారు కార్లో ఆస్పత్రికి బయల్దేరారు.ఆస్పత్రికి చేరాక, వైద్యులు అదితికి నకిలీ పురుటినొప్పులు లేదా బ్రాక్స్ తన్ హిక్స్ కాంట్రాక్షన్స్ వస్తున్నాయని చెప్పారు. ఆమె గర్భాశయ ద్వారం ఇంకా మూసుకునే ఉందని, డెలివరీకి ఇంకా సమయం ఉన్నదని తెలిపారు. వైద్యులు ఆమెకి కొంచెం వేడినీరు తాగించి పడుకోమని చెప్పారు. అవి ఎలా వచ్చాయో అలానే పోయాయి.రెండు రోజుల తర్వాత సూర్య ఆఫీసు పని మీద ముంబై వెళ్ళాల్సి వచ్చింది. అతను బేబీ వచ్చేముందే వచ్చేస్తానని ప్రమాణం చేసాడు. అదితి చెల్లిని పిలిపించి ఎమర్జెన్సీ కోసం తనతో ఉండమని చెప్పి వెళ్ళాడు.దీన్ని విధి అంటారేమో తెలీదు కానీ, అదితికి మళ్ళీ ఒక రాత్రి ఈ నొప్పిలాంటి అనుభూతి కలిగింది. భయపడిన అదితి చెల్లెలు అంబులెన్స్ ను పిలిపించటంతో,ఇద్దరూ ఆస్పత్రికి వెళ్ళారు. హాస్పిటల్ లో వారికి ఇవి మళ్ళీ నకిలీ పురిటినొప్పులని చెప్పి ఇంటికి పంపించారు.ఆ మరునాడు మధ్యాహ్నం అదితికి మళ్ళీ నొప్పి, కాంట్రాక్షన్స్ రావటం మొదలయింది. ఆమె దాన్ని నకిలీ నొప్పిగా భావించి, చెల్లెలు ఆందోళన పడుతుందేమో అని చెప్పలేదు. అవంతట అవే తగ్గేవరకు నిరీక్షించాలనుకుంది. ఎలాగో సూర్య తర్వాత రోజు పొద్దునే వచ్చేస్తాడు.కొంచెం వేడినీరు తాగి, స్నానం చేసింది. అక్కచెల్లెళ్ళు ఇద్దరూ కలిసి సినిమా కూడా చూసారు. కానీ ఆ సమయమంతా అదితి నొప్పితో అసౌకర్యంగా మెలికలు తిరుగుతూనే ఉంది.అదితి చెల్లెలు తనని చూసి ఏమైందని అడిగింది. అదితి తనకి మళ్ళీ నకిలీ నొప్పులు వస్తున్నాయని చెప్పింది. ఎంతసేపటి నుంచి అని అడిగితే అదితి 4-5 గంటలుగా అని సమాధానమివ్వటంతో ఆమె చెల్లెలు షాక్ అయి వెంటనే ఆస్పత్రికి వెళ్దామని చెప్పింది.అదితి ఒప్పుకోలేదు, క్రితం రోజునే వెళ్ళి తిరిగొచ్చారు కదా మరి. కానీ ఆమె చెల్లెలు ఒప్పుకోలేదు. అదితి ఇంకొక రెండు గంటలు ఆగి అప్పటికి కూడా నొప్పులు తగ్గకపోతే హాస్పిటల్ కి వెళ్దామని చెప్పింది.ఒక గంట మాత్రమే గడిచింది, ఇక నొప్పులు అదితి అస్సలు తట్టుకోలేకపోయింది. అంబులెన్స్ ను పిలిచి మళ్ళీ ఒకసారి ఆస్పత్రికి పరిగెత్తారు. వైద్యులు అదితిని పరీక్షించి గర్భాశయ ద్వారం అప్పుడే 10 సెం.మీలు తెరుచుకుందని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఆమెను లేబర్ రూంకి తరలించిన వెంటనే ఐదునిమిషాల్లోనే అదితి ఆరోగ్యకరమైన 3 కిలోలున్న పాపాయికి జన్మనిచ్చింది.సూర్య నేరుగా ఎయిర్ పోర్టునుండి ఆస్పత్రికే తన పాపను చూడటానికి వచ్చేసాడు. ఎంత సంతోషంగా ఉన్నా తమ మొదటిబిడ్డ పుట్టినపుడు తన భార్యతో లేనని పశ్చాత్తాపపడ్డాడు కూడా. వారు తమ పాపకి సుచి అని పేరు పెట్టారు. సుచి ఇప్పుడు 20 నెలల వయస్సున్న అల్లరి పాప. అల్లరి, అసహనం తనకి పుట్టుకతోనే వచ్చాయిగా మరి!నీతి ; కొన్నిసార్లు, మీ శరీరం చెప్పేది వినటం ముఖ్యం.

## మీ చర్మాన్ని క్రమం తప్పకుండా మాయిశ్చరైజ్ చేసుకోకపోతే ఏం జరుగుతుంది!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చర్మాన్ని తేమగా ఉంచుకోవటమనేది మీ దినచర్యలో అస్సలు వదిలేయకూడని పని. చర్మనిపుణులు చర్మసంరక్షణలో దీని ప్రాముఖ్యతను పదే పదే నొక్కి చెప్తారు. ఈ పని చర్మానికి కావాలసిన తేమను అందించటమే కాదు, చర్మానికి నీటి ప్రసరణను పెంచి, మళ్ళీ జీవం పోస్తుంది.ఇంత ప్రాముఖ్యత ఉన్నా,మనలో చాలామంది క్రమం తప్పకుండా తమ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసుకోరు. మీరు కూడా వారిలో ఒకరైతే ఈనాటి వ్యాసం మీకోసమే. ఈ రోజు బోల్డ్ స్కైలో మీరు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసుకోకపోతే వచ్చే సమస్యలను తెలియచేస్తున్నాం.చర్మంపై తేమ లేకపోతే జరిగేది ఇదేఈ ముఖ్యమైన చర్మసంరక్షణ స్టెప్ ను వదిలేయటం వలన డ్యామేజింగ్ ప్రభావాలు అనేకం జరుగుతాయి. చర్మం మొత్తంమీద ఆరోగ్యంగా ఉండాలంటే తేమగా ఉండటం తప్పనిసరి.మీరు చర్మాన్ని తేమగా ఉంచుకోకపోతే వచ్చే సమస్యలేంటో తెలుసుకోవటానికి చదవండి.మీరు మాయిశ్చరైజర్ వాడకపోతే జరిగే మొదటిది చర్మం పొడిబారటం. ఈ ముఖ్యమైన చర్మసంరక్షణ పనిని వదిలేయటం వలన మీ చర్మం చాలా పొడిగా తయారవుతుంది.ఇక మీరు ఊహించుకోవచ్చు, పొడిచర్మం ఎంత బాధపెడుతుందో. ఏ రుతువు అయినా, మాయిశ్చరైజర్ రాసుకోకపోతే మీకు ఈ చర్మ సమస్య వస్తుంది.మాయిశ్చరైజ్ చేసుకోకపోతే వచ్చే మరో సమస్య ఇది. దీన్ని వదిలేయటం వలన మీ చర్మంపై సురక్షిత గోడను తొలగించినట్లవుతుంది మరియు వయస్సుకి ముందే ముడతలుపడి, గీతలు పడుతుంది.చర్మాన్ని క్రమం తప్పకుండా మాయిశ్చరైజ్ చేసుకుని మీ అందాన్ని ముడతలు పడకుండా చేసుకోండి.తేమలేకపోవటం వలన చర్మం జీవంలేకుండా తయారవుతుంది.మంచిగా మాయిశ్చరైజ్ అయిన చర్మం సహజంగానే కాంతివంతంగా ఉంటుంది. మరోవైపు తేమలేని చర్మం నిర్జీవంగా, డల్ గా ఉంటుంది.క్రమం తప్పకుండా చర్మాన్ని తేమగా ఉంచుకుని దీని నుంచి బయటపడండి.తేమ లేకపోవటం వలన పొడి చర్మం మాత్రమే కాక చూడటానికి అసహ్యంగా ఉండే మొటిమలు కూడా రావచ్చు.మంచిగా మాయిశ్చరైజ్ అయిన చర్మంపై గ్రంథులు తెరచుకుని ఉండి మొటిమలు ఏర్పడకుండా ఉంటుంది, అదే మీ చర్మంపై తేమ లేకపోతే తీవ్రంగా మొటిమలు వచ్చి మీ చర్మాన్ని అనారోగ్యకరంగా చూపిస్తాయి.తేమ లేని చర్మం పొరలుకట్టి తరచుగా ఊడిపోతుంది. అందరికీ తెలిసిన విషయమే, పొరలుగా ఊడిపోయే చర్మాన్ని సంరక్షించటం అంత సులభం కాదు.అందుకని అలా ఊడిపోయే చర్మాన్ని నియంత్రించటానికి మాయిశ్చరైజర్ రాసుకోవటం మీ దినచర్యలో భాగం చేసుకోండి.తేమలేని చర్మం సులభంగా పాడవటానికి వీలుగా మారుతుంది. ఇలాంటి చర్మం అలర్జీని కలుగచేసే పదార్థాలు, విషపదార్థాలు, ఫ్రీ రాడికల్స్, ఇన్ఫెక్షన్లు కలిగించే బ్యాక్టీరియా ఇలాంటివాటన్నిటికీ ఆవాసంగా మారుతుంది,చర్మం పాడవకుండా నియంత్రించాలంటంటే మీ చర్మాన్ని అన్నివేళలా తేమతో ఉంచుకోవాలని మరోసారి గుర్తుచేయనవసరం లేదుగా!సరిగా తేమ లేని చర్మంపై కొల్లాజెన్, ఎలాస్టిన్ పదార్థాలు కూడా నిలవవు.

ఇలా జరగటం వలన మీ చర్మం వయస్సు మీరినట్లు, సాగినట్లు కన్పిస్తుంది.మీ చర్మం కొల్లాజెన్ స్థాయిని నిలకడగా ఉంచటానికి ఈ చర్మసంరక్షణ స్టెప్ ను ఎప్పుడూ మర్చిపోకండి.ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసుకోకపోవటం వలన వచ్చే మరో దుష్ప్రభావం.తమ చర్మాన్ని సరిగా మాయిశ్చరైజ్ చేసుకోని మహిళలకు కఠిన చర్మం ఉంటుంది, అదే సమయంలో క్రమం తప్పకుండా మాయిశ్చరైజర్ రాసుకునే స్త్రీలకి మెత్తని, మృదువైన చర్మం ఉంటుంది.ఎంతో అవసరమైన ముఖ్యమైన చర్మ సంరక్షణ స్టెప్ ను తప్పించేయటం చర్మంలో నీటిప్రసరణ లేకుండా చేస్తుంది.. ఇది మరిన్ని చర్మ సమస్యలకు దారితీసి, మీ చర్మ రూపాన్ని, సౌందర్యాన్ని నాశనం చేస్తుంది.అందుకని క్రమం తప్పకుండా మాయిశ్చరైజర్ రాసుకుంటూ మీ చర్మాన్ని తేమగా ఉంచుకుంటూ ఈ చర్మసమస్యలన్నిటికీ స్వస్తిపలకండి.

తెలంగాణ సేన

శుక్రవారం,03, జనవరి, 2025




# ఫ్యాన్స్‌కు పూనకాలే..

## బాలకృష్ణ డాకు మహారాజ్ దబిడి దిబిడి సాంగ్ వచ్చేసింది

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్  ఎన్‌బీకే 109 గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఇందులో భాగంగా ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్ లాంచ్ చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా కాంబోలో సాగే స్టైలిష్ మాస్ డ్యాన్స్ అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను థమన్, వాగ్దేవి పాడారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశాడు. ఈ చిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా..శ్రద్దా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# షాహిద్ కపూర్ 'దేవా' ఫస్ట్ లుక్ రిలీజ్




తేరీ బాతోన్ మే ఐసా ఉలా జియా సినిమాతో గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు షాహిద్ కపూర్. రోబోతో ప్రేమలో పడిన యువకుడి పాత్రలో ఈ చిత్రంలో మంచి మార్కులు సంపాదించాడు. అయితే తాజాగా ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. పూజ హెగ్డే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్‌లో షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాను జనవరి 31న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# రెండు తేదీలపై అజిత్ కుమార్ టీం ఫోకస్



**విదాముయార్చి ఏ డేట్‌కు రిలీజయ్యేనో?**

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల తేదీపై ఏదో ఒక న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తున్నా మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన బయటకు రావడం లేదు. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా విదాముయార్చి రిలీజ్‌పై ఆసక్తికర న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఈ చిత్రానికి రెండు విడుదల తేదీలను పరిశీలిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తాజా వార్తల ప్రకారం ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలనుకుంటున్నారని ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. మరి మేకర్స్ ఈ రెండింటిలో ఏదో ఒక డేట్‌ను ఫైనల్ చేస్తారా..? లేదంటే మరో తేదీని ప్రకటిస్తారా..? అనేది తెలియాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్రలో నటిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో ఆరవ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. అజిత్ కుమార్ దీంతోపాటు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడని తెలిసిందే. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.



# 'గేమ్ ఛేంజర్'.. పాటల కోసమే రూ.75 కోట్లు

తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ సినిమాలంటేనే భారీ బడ్జెట్‌తో ఉంటాయి. స్టంట్స్‌కే కాదు సినిమాలో వచ్చే పాటల కోసం కూడా డబ్బులను కోట్లల ఖర్చు చేస్తుంటాడు శంకర్. అయితే శంకర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో కియరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇండియన్ 2 వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు శంకర్. అయితే ఈ సినిమాకు పాటలకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమాలో కేవలం పాటల కోసమే రూ. 75 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ విషయాన్ని సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలో ఒక్కో పాటకు ఒక్కో ప్రత్యేకత ఉన్నట్లు వెల్లడించాడు. ఈ మూవీలోని ఫస్ట్ సింగిల్ జరగండి జరగండి (%జీుతీఖస్త్రుఅఎఱ%) సాంగ్‌కు ప్రభుదేవా కొరియోగ్రఫీ చేయగా.. 600 మంది డాన్సర్లు ఈ పాటలో పాల్గొన్నట్లు తెలిపింది. 13 రోజుల పాటు షూటింగ్ చేసిన ఈ సాంగ్‌లో. 70 అడుగుల ఎత్తయిన కొండ, విలేజ్ సెట్, అందుకు తగిన కాస్ట్యూమ్స్, అన్నింటినీ పర్యావరణహితమైన జనపనారతో తయారు చేసినట్లు ప్రకటించింది.

**రా మచ్చా మచ్చా**

సెకండ్ సింగిల్ రా మచ్చా మచ్చా పాట కోసం 1000 మందికిపైగా జానపద కళాకారులు నృత్యం చేసినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచర్య కొరియోగ్రఫీలో వచ్చిన ఈ సాంగ్‌లో దేశంలోని వివిధ ప్రాంతల్లో ప్రసిద్ధి చెందిన గుస్సాడీ (ఆదిలాబాద్), చావ్ (పశ్చిమ బెంగాల్), ఘుమ్రా (ఒడిశా–మట్టిల్కల), తప్పెటగుళ్లు– (విజయనగరం), దురావా–(ఒడిశా) తదితర నృత్య కళలు ఇందులో కనిపించబోతున్నాయి.

'నానా హైరానా'

ఇండియన్ సినిమాలో ఇన్‌ఫ్రారెడ్ కెమెరాతో షూట్ చేసిన మొదటి చిత్రంగా గేమ్ ఛేంజర్ నిలిచింది. ఈ మూవీలోని 'నానా హైరానా' అనే సాంగ్ కోసం ఇన్‌ఫ్రారెడ్ కెమెరాను వాడినట్లు తెలిపారు. న్యూజిలాండ్‌లో ఈ పాట షూటింగ్ జరుపుకోగా.. వెస్టన్ %ఢ% ఇండియన్ మ్యూజిక్‌తో ఈ సాంగ్ ఉండబోతుందని సమాచారం. అమెరికాలో నిర్వహించిన ప్రీరిలీజ్ వేడుకలో దోప్ సాంగ్ పాపులర్ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కోవిడ్ సెకండ్ వేవ్‌లో చిత్రీకరించినట్లు తెలుస్తుంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వచ్చిన ఈ పాట కోసం రష్యాకు చెందిన 100 మంది ప్రొఫెషనల్ డ్యాన్సర్లను ప్రత్యేక విమానంలో తీసుకొచ్చి మరీ షూటింగ్ జరిపారు. రామోజీ ఫిలిం సిటీలో దాదాపు 8 రోజుల పాటు ఈ సాంగ్ షూటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. అయితే ఈ నాలుగు పాటలే కాకుండా ఐదో పాట కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పాటను వెండితెరపై విడుదల చేయనున్నట్లు టాక్.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secun drabad, Cell.no: 099592 36324, 9912824332